



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 355, పేజీలు - 08

సోమవారం, మే 19, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# గుల్జార్ హౌజ్లో..
# అగ్నిప్రమాదం






- భవనం మొదటి అంతస్తులో భారీగా ఎగసిపడ్డ అగ్నికీలలు
- మృతుల్లో నలుగురు మహిళలు, ఎనిమిది చిన్నారులు
- ఈ ఘటనపై ఆరా తీసిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నగరంలోని పాతబస్తీ చార్మినార్ పరిధిలోని గుల్జార్ హౌస్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మంటల్లో చిక్కుకుని 17 మంది మృతిచెందారు. గుల్జార్ హౌస్ కృష్ణ పెర్ల్స్ %ఢ% మోడీ పెర్ల్స్ లో మొదటి అంతస్తులో అగ్ని ప్రమాదం సంభవించి మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద స్థలంలో ముగ్గురు మృతి చెందగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో 14 మంది కన్నుమూశారు. ఈ ఘోర దుర్ఘటనలో మొత్తం మరణాల సంఖ్య 17కు చేరింది. ప్రమాదం జరిగిన సమయంలో భవనంలో సుమారు 30 మంది ఉండగా, 17 మంది మరణించారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పోస్ట్‌మార్టం చేసిన తర్వాత కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు. చనిపోయిన వారు చాలా మంది గాఢ నిద్రలో ఉండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

## అగ్నిప్రమాదంపై విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

అగ్ని ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. ఈ ప్రమాదానికి దారి తీసిన అసలైన కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా నివారణ చర్యలను చేపట్టాలని, ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మంటల్లో చిక్కుకున్న వారిలో 17 మంది మృతి చెందడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన వారికి సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాదం సమాచారం తెలిసిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి అగ్నిమాపక శాఖ, పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సహాయక చర్యలను వేగవంతం చేయటంతో పాటు బాధితులకు మెరుగైన వైద్య సాయం అందించేందుకు అందుబాటులో ఉన్న మంత్రులు, అధికారులు వెంటనే ఘటన స్థలానికి వెళ్లాలని సీఎం ఆదేశించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ చార్మినార్ లో అగ్నిప్రమాదం జరిగిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను దగ్గరుండీ పర్యవేక్షించారు.

## ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

సంఘటన స్థలానికి వెళ్లిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఐజీ నాగిరెడ్డిని ఫోన్ లో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేలా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేశారు. అక్కడున్న బాధిత కుటుంబీకులతో ముఖ్యమంత్రి నేరుగా ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వం తరఫున తప్పకుండా ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించటంతో భారీ ప్రాణనష్టం తప్పిందని, అగ్నిమాపక సిబ్బంది దాదాపు 40 మందిని ప్రాణాపాయ స్థితి నుండి సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారని ముఖ్యమంత్రి అన్నారు. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ఫైర్ టీమ్ తమ శక్తి యుక్తులు ప్రదర్శించిందన్నారు.




## సమాచారం అందిన వెంటనే కదిలిన ఫైరింజన్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సహా పలువురు నేతలు అగ్నిప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. అగ్నిప్రమాదం ఘటనపై భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ ద్వారా ఆ బిల్డింగులో అగ్ని ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా చెబుతున్నారు. ఆదివారం ఉదయం 6.16 గంటలకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందింది. ఆ మరుసటి నిమిషంలోనే 6.17కి మొగల్‌పుర ఫైర్ ఇంజిన్ సిబ్బంది ప్రమాద స్థలానికి బయలుదేరారు. 6.20 గంటలకు అక్కడికి చేరుకుని మంటలు ఆర్పేందుకు సహాయకచర్యలు చేపట్టారు.

## మృతుల్లో 8 మంది చిన్నారులే..

ప్రహ్లాద్ (70), మున్నీ (70), రాజేందర్ మోదీ (65), సుమిత్ర (60), హమేయ్ (7), అభిషేక్ (31), శీతల్ (35), ప్రియాంశ్ (4), ఇరాజ్ (2), ఆరుషి (3), రిషభ్ (4), ప్రథమ్ (ఏడాదిన్నర), అనుయాన్ (3), వర్ష (35), పంకజ్ (36), రజినీ (32), ఇద్దు (4).

## ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

హైదరాబాద్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అగ్నిప్రమాదంలో చనిపోయిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరి చొప్పున రూ.2 లక్షల పరిహారం, గాయపడిన వారికి ఒక్కొక్కరికి రూ.50 వేలు అందిస్తామని ప్రకటించారు.




## - ఫైర్ సిబ్బంది సమయానికి రాలేదు, వారి దగ్గర సరైన పరికరాలు లేవు

ఘటన స్థలాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ సంఘటనపై స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి బాధితులను ఆదుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అగ్నిమాపక సిబ్బంద వెంటనే స్పందించలేదని సహాయక చర్యలు ప్రారంభించలేదని వారి దగ్గర సరైన పరికరాలు లేవని బాధితులు తెలిపారని ఆరోపించారు. దీని వల్ల సహాయక చర్యలు ఆలస్యం అయ్యాయిని చెప్పుకొచ్చారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి. వీటిని నివారించడం కోసం సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలి. ఇది రాజకీయపరమైన అంశం కాదు. ఎవరి మీద విమర్శలు చేయకూడదు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అలానే అగ్నిమాపక సిబ్బంది, ఇతర శాఖల వారు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. వారికి అధునాతన పరికరాలు అందించాలి. సిబ్బందికి మెరుగైన శిక్షణ ఇవ్వాలని సూచించారు.

## నగరంలో ఆగని అగ్నికీలలు!

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాల్లో ఇటీవలి సంవత్సరాలలో వరుస అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రతి ప్రమాదం జరిగిన తర్వాత, అగ్నిమాపక భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై, నివాస ప్రాంతాల్లో అక్రమంగా వాణిజ్య సంస్థలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ, పరిస్థితిలో మార్పు రావడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడాది జూలైలో జియాగూడ ప్రాంతంలోని ఓ బహుళ అంతస్తుల భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 10 ఏళ్ల బాలిక మృతి చెందగా, మరో ఐదుగురు గాయపడ్డారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫర్నిచర్ గోడౌన్‌లో చెలరేగిన మంటలు మూడు అంతస్తులకు వ్యాపించాయి. నవంబర్ 2023లో, హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న నాంపల్లిలోని ఓ భవనంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో పది మంది మరణించగా, 12 మంది గాయపడ్డారు. ఎయిర్ కూలర్ల ఫైబర్ బాడీల తయారీకి ఉపయోగించే రసాయనాలను నిల్వ ఉంచిన గ్రౌండ్ ఫ్లోర్‌లో మంటలు మొదలయ్యాయి. పై మూడు అంతస్తులలో అద్దెకు ఉంటున్న ఆరు కుటుంబాలు మంటల్లో చిక్కుకున్నాయి.
మార్చి 2023లో సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో ఆరుగురు మరణించారు. కాంప్లెక్స్‌లోని 5వ అంతస్తులో మంటలు చెలరేగడంతో 13 మంది చిక్కుకుపోయారు. ఏడుగురిని కాపాడగలిగినప్పటికీ, నలుగురు మహిళలతో సహా ఆరుగురు పొగ పీల్చడం వల్ల ఊపిరాడక మృతి చెందారు. జనవరి 2023లో సికింద్రాబాద్ మినిస్టర్స్ రోడ్‌లోని నల్లగుట్ట వద్ద ఓ బట్టల దుకాణంలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో ముగ్గురు కార్మికులు సజీవ దహనమయ్యారు. ఆరంతస్తుల వాణిజ్య భవనంలో రెండు రోజుల పాటు మంటలు చెలరేగాయి. భవనం బలహీనపడటంతో మున్సిపల్ అధికారులు తర్వాత దాన్ని కూల్చివేశారు. సెప్టెంబర్ 2022లో సికింద్రాబాద్‌లోని ఓ బహుళ అంతస్తుల కాంప్లెక్స్‌లోని హోటల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందగా, తొమ్మిది మంది గాయపడ్డారు. పాస్‌పోర్ట్ ఆఫీస్ సమీపంలోని ఐదంతస్తుల భవనం బేస్‌మెంట్‌లో ఉన్న ఈ-బైక్ షోరూంలో పేలుడు సంభవించడంతో రూబీ ప్రైడ్ లగ్జరీ హోటల్‌ను మంటలు చుట్టుముట్టాయి. మార్చి 2022లో సికింద్రాబాద్‌లోని ఓ స్క్రాప్ గిడ్డంగిలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో బీహార్‌కు చెందిన పదకొండు మంది వలస కార్మికులు సజీవ దహనమయ్యారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో స్క్రాప్ మెటీరియల్ నిల్వ చేయగా, మొదటి అంతస్తులోని గదుల్లో కార్మికులు నిద్రిస్తున్నారు.

## హామీలు నీటిమూటలేనా.?

వరుస ప్రమాదాల నేపథ్యంలో, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం బహుళ అంతస్తుల భవనాల్లోని సెల్లార్లు లేదా గ్రౌండ్ ఫ్లోర్లలో అక్రమంగా దుకాణాలు, గోదాములు, వ్యాపార సంస్థలు నడుపుతున్న వారిపై, అగ్నిమాపక భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని తాజా ఘటన నిరూపిస్తోంది. ఆదివారం నాటి దుర్ఘటన స్థలాన్ని సందర్శించిన రాజకీయ నాయకులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలుపరిచి, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

---

# బీర్లు, బార్లను నమ్ముకొని కాంగ్రెస్ పాలన

**- ఎక్సైజ్ ఆదాయంలో 'తెలంగాణ రైజింగ్' ఇదేనా అని నిలదీత**

**- మద్యం ధరలు పెంచి ఖజానా నింపుకోవడమేనా మార్పు? అంటూ ఫైర్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మద్యం ధరలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. బీర్లను, బార్లను నమ్ముకుని, మద్యం అమ్మకాల ద్వారా ఖజానా నింపుకోవడమే 'మార్పు' అని ప్రస్తుత ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికొదిలి, కేవలం ఎక్సైజ్ ఆదాయం పెంచుకోవడంపైనే దృష్టి సారించిందని, "ఎక్సైజ్ ఆదాయంలో 'తెలంగాణ రైజింగ్' అంటే ఇదేనా?" అంటూ ప్రభుత్వాన్ని

2లో..




# ఆశలు ఆవిరి

**- పీఎస్ఎల్‌వీ - సి 61 విఫలం**

2లో..



## రైతుల ఏళ్లనాటి సమస్యకు
# పరిష్కారం

**- ఆ 5 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు**

2లో..



## భారత సైన్యానికి
# కీలక అధికారాలు

**- అప్పగించిన కేంద్ర ప్రభుత్వం**

2లో..



# బీర్లు, బార్లను నమ్ముకొని కాంగ్రెస్ పాలన

**- ఎక్సైజ్ ఆదాయంలో 'తెలంగాణ రైజింగ్' ఇదేనా అని నిలదీత**

**- మద్యం ధరలు పెంచి ఖజానా నింపుకోవడమేనా మార్పు? అంటూ ఫైర్**

సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను అటకెక్కించి, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. "గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై మద్యం విషయంలో నానా రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అధికారంలోకి రాగానే బీర్ల ధరలు 15% పెంచారు. త్వరలో మద్యం ధరలు కూడా పెంచి, పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరవడానికి సిద్ధమయ్యారు. ఇదేనా మీరు తెస్తామన్న మార్పు?" అని హరీశ్ రావు నిలదీశారు.ఎన్నికల మేనిఫెస్టో 'అభయహస్తం'లో ఎక్సైజ్ విధానాన్ని పునఃసమీక్షించి, సవరణలు చేస్తామని, బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను ఆయన గుర్తుచేశారు. "ఎక్సైజ్ విధానాన్ని సమీక్షించడం అంటే ధరలు ఇష్టానుసారం పెంచడమేనా ముఖ్యమంత్రి గారూ? బెల్ట్ షాపులు రద్దు చేయకపోగా, కొత్తగా మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు తెరలేపడం దేనికి సంకేతం?" అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అవాస్తవాలు ప్రచారం చేసి, ఇప్పుడు ఆ లోటును మద్యం ద్వారా పూడ్చుకోవాలని చూడటం సిగ్గుచేటని హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రాన్ని 'తాగుబోతుల తెలంగాణ'గా మార్చి, మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో తెలంగాణను నంబర్ వన్ చేయాలని చూస్తున్నారా? అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 30 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 100కు పైగా మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు సిద్ధమవుతున్నారన్న వార్తలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది యువత భవిష్యత్తును నాశనం చేయడమేనని, ఇంతకంటే దిగజారుడు పాలన ఉండదని అన్నారు.

# ఆశలు ఆవిరి

**- పీఎస్ఎల్‌వీ - సి 61 విఫలం**

**శ్రీహరికోట (ప్రశ్న న్యూస్)** ఇస్రోకు ఊహించని షాక్ తగిలింది. 101 వ ప్రయోగంగా శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ నుంచి నింగిలోకి ఎగిసిన పీఎస్ఎల్‌వీ - సి 61 గాల్లోకి లేచిన కాసేపటికి విఫలమైంది. నావిగేషన్ అండ్ కమ్యూనికేషన్ శాటిలైట్ గా ఇస్రో శాస్త్రవేత్తలు తయారు చేసిన 1696కిలోల బరువైన రీ శాట్ 1బీ శాటిలైట్ కక్ష్య లోనికి వెళ్లకుండానే సముద్రంలోకి జారిపోయింది. రెండు దశలు విజయవంతంగానే పూర్తయిన మూడో దశలో సాంకేతిక సమస్య కారణంగా.. ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి తీసుకు వెళ్లలేకపోయామని పూర్తి వివరాలు సమగ్ర విశ్లేషణ తర్వాత వెల్లడిస్తామని ఇస్రో చైర్మన్ నారాయణన్ ప్రకటించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు విచారణ జరిపిన తర్వాతే కారణాలను ప్రకటిస్తామన్నారు. వాస్తవానికి పీఎస్ఎల్వీ సీ 61 రీశాట్ ఉపగ్రహం కొత్తదేం కాదు. గతంలో వాడిన టెక్నాలజీనే కాకపోతే దానికి కొంచెం అదనపు హంగులతో అడ్వాన్స్డ్ టెక్నాలజీలో తయారు చేశారు. ఫలితంగా ఇది మరింత ప్రభావవంతంగా భూమిని అంతరిక్షం నుంచి ఫోటోలు తీయగలుగుతుంది.

## రైతుల ఏళ్లనాటి సమస్యకు

# పరిష్కారం

**- ఆ 5 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో నిజాం కాలం నాటి భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. దశాబ్దాలుగా పరిష్కారం కాని ఈ సమస్యకు ఇందిరమ్మ ప్రభుత్వం మోక్షం కల్పించబోతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో సర్వే చేయని లేదా సర్వే రికార్డులు లేని 413 గ్రామాలు ఉన్నాయని, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం దీనిపై దృష్టి సారించలేదని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని దృఢ సంకల్పంతో ఉందని మంత్రి తెలిపారు. దీనిలో భాగంగా, ఐదు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టును నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఫలితాలను బట్టి, మిగిలిన 408 గ్రామాల్లోనూ సర్వే ప్రక్రియను వేగవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.పైలట్ ప్రాజెక్టు కోసం మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి (కొత్తది), ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం షాహిద్ నగర్ ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ గ్రామాల్లో ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఏరియల్/డ్రోన్ సర్వే, ప్యూర్ గ్రౌండ్ ట్రూథింగ్ పద్ధతుల్లో సమగ్ర సర్వే నిర్వహిస్తామన్నారు. దీని ద్వారా జియో రిఫరెన్స్, క్యాడస్ట్రల్ మ్యాప్‌లు, హక్కుల నమోదు పత్రాలను తయారు చేస్తారు. ఈ నూతన విధానాల ద్వారా భూ సమాచారం పారదర్శకంగా మారుతుందని, భూ వివాదాలు పరిష్కారమవుతాయని, భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుందని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ రీసర్వే కోసం ఆర్వీ అసోసియేట్స్, మార్వెల్ జియో స్పేషియల్, ఐఐసీ టెక్నాలజీస్, నియో జియో, డ్రోగో డ్రోన్ వంటి వివిధ రాష్ట్రాల్లో రీసర్వే అనుభవం కలిగిన సంస్థలను ఎంపిక చేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఆధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు.

## భారత సైన్యానికి

# కీలక అధికారాలు

**- అప్పగించిన కేంద్ర ప్రభుత్వం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పాకిస్థాన్ తో ఇటీవలి ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుండడం వంటి అంశాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సాయుధ బలగాలకు కీలక అధికారాలను అప్పగించింది. అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేసేందుకు ఆర్మీకి ప్రత్యేక అధికారాలు ఇచ్చింది. సుమారు రూ.40,000 కోట్ల పరిమితితో అత్యవసర ఆయుధ సేకరణ (ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ - ఈపీ) అధికారాలను త్రివిధ దళాలకు కల్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) కొద్ది రోజుల క్రితమే ఆమోదముద్ర వేసినట్లు అధికారులు వెల్లడించారు.ఈ తాజా నిర్ణయం (ఈపీ-6) ద్వారా ఆర్మీ, వైమానిక దళం (ఐఏఎఫ్), నౌకాదళం తమ ఆయుధ నిల్వలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, ఖాళీ అయిన వాటిని తిరిగి భర్తీ చేసుకోనున్నాయి. గతంలో తూర్పు లఢఖ్‌లో చైనాతో సైనిక ఘర్షణల సమయంలో తొలి నాలుగు దఫాలుగా, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం ఐదో దఫా అత్యవసర కొనుగోలు అధికారాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఆరో విడత అధికారాల కింద, సాయుధ దళాలు సాధారణంగా అనుసరించే సుదీర్ఘమైన సేకరణ ప్రక్రియలకు బదులుగా, వేగవంతమైన పద్ధతిలో ఒక్కొక్కటి రూ.300 కోట్ల విలువైన బహుళ ఒప్పందాలను ఖరారు చేసుకోవచ్చు. ఈ కొనుగోళ్లను మూలధన, రెవెన్యూ పద్దుల కింద చేపట్టే వెసులుబాటు కల్పించారు. "ఒప్పందాలను 40 రోజుల్లోగా ఖరారు చేయాల్సి ఉంటుంది, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి కావాలి. ఈ అధికారాలను త్రివిధ దళాల వైస్ చీఫ్‌లు వినియోగిస్తారు" అని ఓ అధికారి తెలిపారు.ఈ అత్యవసర అధికారాలతో క్షిపణులు, సుదూర లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు, నిఘా మరియు కచ్చితత్వంతో దాడులు చేయగల మందుగుండు సామగ్రి, కమికాజే డ్రోన్లు, డ్రోన్ వ్యతిరేక వ్యవస్థలు వంటి అధునాతన ఆయుధాలను, ఇతర మందుగుండు సామాగ్రిని సాయుధ దళాలు వేగంగా సమకూర్చుకోనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన మొత్తం రక్షణ బడ్జెట్‌లో మూలధన, రెవెన్యూ సేకరణలపై ఒక్కొక్కదానిపై 15% పరిమితి ఉంటుందని తెలుస్తోంది.ఇటీవల పాక్ తో ఘర్షణల సమయంలో భారత వైమానిక దళ విమానాలు కచ్చితమైన దాడుల కోసం రష్యాతో కలిసి భారత్‌లో ఉత్పత్తి చేస్తున్న బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులు, ఇజ్రాయెల్ తయారీ ఎయిర్-టు-గ్రౌండ్ క్రిస్టల్ మేజ్-2, రాంపేజ్ క్షిపణులు, స్పైస్-2000 ప్రెసిషన్ గైడెడ్ బాంబులు, ఫ్రెంచ్ తయారీ స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హామర్ ఎయిర్-టు-గ్రౌండ్ ప్రెసిషన్ గైడెడ్ మందుగుండు సామగ్రిని ఉపయోగించాయి. అలాగే, ఇజ్రాయెల్ తయారీ హారోప్, హార్పీ కమికాజే డ్రోన్లను కూడా ఐఏఎఫ్ ప్రయోగించింది.ఇదే రీతిలో, ఆర్మీ విభాగాలు స్కైస్ట్రైకర్ వంటి లాంచింగ్ మందుగుండు సామగ్రితో పాటు, ఎక్సాలిబర్ వంటి 'స్మార్ట్' ఎక్స్‌టెండెడ్ రేంజ్ ఆర్టిలరీ షెల్స్‌ను నిర్దిష్ట లక్ష్యాలపై ప్రయోగించాయి. బహుళస్థాయి గగనతల రక్షణ వ్యవస్థలో భాగంగా, ఇజ్రాయెల్‌తో కలిసి అభివృద్ధి చేసిన బరాక్-8 మధ్యశ్రేణి ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణులు, స్వదేశీ ఆకాశ్ క్షిపణులతో సహా అనేక రకాల ఆయుధాలను సాయుధ దళాలు వినియోగించాయని సమాచారం.

## పహల్గామ్, పాకిస్తాన్

# పర్యటనల మధ్య లింక్.?

**- యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో వెలుగులోకి సంచలన విషయాలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత దేశానికి చెందిన ప్రముఖ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా.. పాకిస్థాన్ నిఘా సంస్థలకు సమాచారం అందిస్తున్నారన్న ఆరోపణలపై అరెస్ట్ అయిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈమెకు పహల్గాం ఉగ్రదాడితో కూడా సంబంధం ఉన్నట్లు నిఘా వర్గాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా ఈమె ఈ ఏడాది మొదట్లో పహల్గాం పర్యటకు వెళ్లింది. ఆ తర్వాత కొన్ని రోజులకే పాకిస్థాన్ పర్యటనకు కూడా వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈక్రమంలోనే 26 మంది పర్యటకుల హత్యలతో ఈమెకు సంబంధం ఉందని భావిస్తున్నారు.భారత భద్రతా సంస్థలు ప్రముఖ యూట్యూబర్ జ్యోతి మల్హోత్ర తాజా పర్యటనలు, పాక్‌కు సంబంధించిన వ్యక్తులతో ఏర్పడిన సంబంధాలను పరిశీలిస్తున్నాయి. ప్రత్యేకించి ఆమె పహల్గాం ప్రాంతానికి చేసిన యాత్రపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆదివారం రోజు హిసార్ ఎస్పీ శశాంక్ కుమార్ సావన్ మాట్లాడుతూ ఆధునిక యుద్ధం సరిహద్దులో మాత్రమే జరగదని అన్నారు. పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ తమ కథనాలను ప్రచారం చేయడానికి సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లను నియమించుకుంటున్నారని తాము గుర్తించినట్లు చెప్పారు. ఏజెన్సీల నుంచి తమకు ఈ సమాచారం అందిందన్నారు.ముఖ్యంగా యూట్యూబర్ జ్యోతి మల్హోత్ర గురించి మాట్లాడుతూ ఆమెను పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ ఒక ఆస్తిగా భావిస్తున్నారని చెప్పారు. చాలా కాలంగా ఆమె వారితో సంప్రదింపులు జరుపుతోందని గుర్తించినట్లు వివరించారు. అంతేకాకుండా ఆమె తరచుగా పాకిస్థాన్‌కు వెళ్లేదని ఆమె ఇటీవలే చైనాను కూడా సందర్శించిందని అన్నారు. అలాగే 2025 జనవరి నెలలో జ్యోతి మల్హోత్రా జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంకు పర్యటన నిమిత్తం వెళ్లారని పహల్గాం దాడికి ముందు కూడా ఆమె పాకిస్థాన్‌ను సందర్శించిందని వివరించారు. అయితే ఈ రెండు పర్యటనలకు.. పహల్గాం ఉగ్రదాడికి సంబంధం ఏమైనా ఉందని తాము భావిస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రస్తుతం వీటిపై దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ఆమెతో ఇతరు వ్యక్తులు కూడా ఈ కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు తమకు ఆధారాలు లభ్యం అయ్యాయని ఎస్పీ శశాంక్ కుమార్ వెల్లడించారు. అలాగే ప్రస్తుతం జ్యోతి మల్హోత్ర బ్యాంక్ వివరాలు, కదలికలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు సాగిస్తున్నామన్నారు. అంతేకాకుండా 2023లో ఈమెకు పాకిస్థాన్ హైకమిషన్‌లో ఎహ్సాన్ ఉర్ రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం ఏర్పడిందని పొరుగు దేశాన్ని సందర్శించడానికి వీసా కోసం అక్కడకు వెళ్లిందని దర్యాప్తులో వెల్లడైంది. ఇతని ద్వారానే మరికొంత మంది అధికారులతో కూడా సంబంధాలు ఏర్పరుచుకుని సమాచారాన్ని చేరవేసిందని కూడా గుర్తించినట్లు ఎస్పీ చెప్పారు.

## నూతన వధూవరులను

# ఆశీర్వదించిన చల్మెడ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం,రుద్రంగి మండల కేంద్రానికి చెందిన అంబటి లింగం కుమారుడు అంబటి కృష్ణ - రేఖప్రియ వివాహం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం, లింగాపూర్ లో జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మండల అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు అజిత్ రావు, మేడిపల్లి సింగిల్ విండో ఛైర్మన్ మిట్టపల్లి రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు అంబటి గంగాధర్, తలారి నర్సయ్య, నెల్లుట్ల ప్రభాకర్, మకిలి దాసు, అహ్మద్, లక్ష్మిరాజం, ఆదిరెడ్డి, దేశవేని కృష్ణ, ముక్కెర గంగాధర్ తదితరులు ఉన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలో...

# చల్మెడ లక్ష్మీనరసింహారావు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం, రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు ఊరడి రవి నూతన గృహప్రవేశ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, సెస్ డైరెక్టర్ గంగారాం, సీనియర్ నాయకులు గంగం మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కమలాకర్, నాయకులు మంచే రాజేశం, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, ఆకుల గంగాధర్, దుబ్బ రవి, తలారి నర్సయ్య, అల్లూరి గంగారెడ్డి, నర్సయ్య, సత్తయ్య, గంగారెడ్డి, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్‌కు వెళ్తున్న దళిత బాలికపై

# సామూహిక అత్యాచారం..

**మైనర్‌తో సహా ముగ్గురు అరెస్ట్**




లక్నో: స్కూల్‌కు వెళ్తున్న దళిత బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు మైనర్ బాలుడితోపాటు మరో ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 14 ఏళ్ల దళిత బాలిక పదో తరగతి చదువుతున్నది. మే 16న శుక్రవారం ఉదయం నడుస్తూ స్కూల్‌కు వెళ్తున్నది. దారిలో15 ఏళ్ల బాలుడు కారులో కనిపించాడు. స్కూల్ వద్ద దింపుతానని చెప్పి ఆ బాలికను కారులోకి ఎక్కించుకున్నాడు. కాగా, మార్గమధ్యలో మరో ఇద్దరు యువకులు ఆ కారులోకి ఎక్కారు. ముగ్గురు కలిసి ఆ బాలికను ఒక గదికి తీసుకెళ్లారు. ఆమె చేతులు కట్టేసి, అరవకుండా నోటిని మూసి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. గంట తర్వాత ఆ బాలిక స్పృహలోకి రావడంతో వారు అక్కడి నుంచి పారిపోయారు. మరోవైపు బాధిత బాలిక జరిగిన దారుణం గురించి బంధువైన మహిళకు చెప్పింది. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోక్సో, ఎస్సీ, ఎస్టీ చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మైనర్ బాలుడితోపాటు నిందితులైన 18 ఏళ్ల ప్రదీప్, సౌరభ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, నిందితులను రిమాండ్ నిమిత్తం జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనకు ముందు రోజు మైనర్ బాలుడు ఇన్‌స్టాగ్రామ్‌లో బాలికను సంప్రదించాడని, తనను కలవాలని కోరగా ఆమె నిరాకరించినట్లు దర్యాప్తులో తెలిసిందని చెప్పారు. ఈ కేసుపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# రైతును లాక్కెళ్లిన మొసలి..

# చెరువులో ఉధృతంగా గాలింపు..

**24 గంటలు గడుస్తున్నా దొరకని జాడ**



నారాయణపేట : నారాయణ పేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని కూసుమూర్తి గ్రామ శివారులోని బీమా నదిలో మొసలి రైతును లాక్కెళ్లింది. నిన్నటి నుంచి నదిలో జాలర్లు వెతుకుతున్న ఇంకా జాడ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతు తిప్పన్న వరినారు మడి సిద్ధం చేసి మోటార్ ఆన్ చేశాడు. ఫుట్‌బాల్ నుంచి నీరు మోటార్ కు రాకపోవడంతో ఫుట్‌బాల్‌లో ఏమైనా అడ్డు ఉందేమోనని చెత్త చేదారం తొలగించేందుకు, నదిలోకి దిగాడు. అక్కడే ఉన్న మొసలిని గమనించకపోవడంతో తిప్పన్నను పట్టుకుని నీటిలోకి లాక్కెళ్లింది. అక్కడే ఉన్న శివప్ప గౌడ వెంటనే గ్రామస్థులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఘటనాస్థలానికి చేరుకున్నారు. స్థానిక జాలర్లతో పాటు సమీప గ్రామాల్లోని జాలర్లతో సైతం గాలింపు చర్యలు మొదలు పెట్టినా ఇప్పటి వరకు ఆచూకీ లభించలేదు. స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

# మేదపల్లిలో వైభవంగా

# బసవేశ్వర విగ్రహావిష్కరణ



ఝరాసంగం, మే 18 : పన్నెండవ శతాబ్దంలోనే బసవేశ్వరుడు కుల, వర్ణ, లింగ వివక్ష లేని సమసమాజ స్థాపనకు కృషి చేశారని, ప్రతీ ఒక్కరూ ఆ మహాత్ముని అడుగుజాడల్లో నడవాలని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ అన్నారు. ఇవాళ మండల పరిధిలోని మేదపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా బసవేశ్వర విగ్రహాన్ని దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర సిద్దేశ్వరానందగిరి మహారాజ్, ధనశ్రీ పీఠాధిపతి వీరేశ్వర శివాచార్య, చిలేపల్లి బసవలింగ అవధూతగిరి మహారాజ్ మల్లన్న, రంజోల్ మఠం రాచయ్య స్వామిలు వేద మంత్రోచ్చరణాల మధ్య ఆవిష్కరించారు. పీఠాధిపతులు, నాయకులను ఉత్సవ కమిటీ సభ్యులు పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ ఉమకాంత్ పాటిల్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశం, ఝరాసంగం పట్టణాధ్యక్షుడు ఏజాజ్ బాబా, కేతకీ ఆలయ మాజీ చైర్మన్లు నీలా వెంకటేశం, నర్సింహాగౌడ్, మాజీ ఎంపీటీసీ విజేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు పరమేశ్వర్ పాటిల్, ప్రభు పాటిల్, సంగమేశ్వర్, నాయకులు నరేష్, సంగమేశ్వర్ పాటిల్, గాలయ్య, తీన్మార్ నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు..

# పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది



రామాయంపేట : అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో పట్టపగలే వీధిలైట్లు వెలుగుతున్నాయి. అయినా అవేవీ పట్టనట్టుగా రామాయంపేట పురపాలక శాఖ పరిస్థితి ఉంది. రామాయంపేట పట్టణంలోని పాత జాతీయ రహదారి, రెవెన్యూ కార్యాలయం, బీసీ కాలనీ రోడ్డులో విద్యుత్ స్థంభాలకు ఉన్న లైట్లు గత కొన్ని రోజులుగా పగలూ, రాత్రి వెలుగుతూనే ఉన్నాయి. అయితే ఈ విషయమై మున్సిపల్ సిబ్బందికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు, కాలనీ వాసులు వాపోతున్నారు. ప్రభుత్వం ఒక పక్క విద్యుత్‌ను ఆదాచేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నా.. పురపాలక శాఖ పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# హిరోషిమా, నాగాసాకి అణుబాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

1945 సంవత్సరం వస్తూ వస్తూనే జపాన్‌లో సామాన్యుల జీవితాలను నరకప్రాయం చేసింది. షాపుల్లో గుడ్లు, పాలు, టీ, కాఫీలు పూర్తిగా మాయమయ్యాయి. పాఠశాలల మైదానాల్లో, ఇంటి ఆవరణల్లో కూరగాయలు పెంచుకుని వాటినే తినేవారు. పెట్రోల్ సామాన్యులకు అందనంత ఖరీదైన వస్తువుగా మారిపోయింది. రోడ్లపై ఎక్కడా సొంత కార్లు పరుగులు తీస్తూ కనిపించేవి కావు. హిరోషిమా రహదారుల్లో ఎక్కడచూసినా సైకిళ్లలో, కాలినడకన వెళ్లే జనం, సైనికుల వాహనాలే కనిపించేవి. 1945 ఆగస్ట్ 6.. ఉదయం 7 గంటలకు దక్షిణం వైపు నుంచి వస్తున్న అమెరికా విమానాలను రాడార్లు పసిగట్టాయి. చెవులు చిల్లులు పడేలా హెచ్చరిక సైరన్ మోగింది. జపాన్ అంతటా రేడియో కార్యక్రమాలను నిలిపివేశారు. జపాన్‌లో అప్పటికే పెట్రోల్ నిల్వలు నిండుకున్నాయి. దాంతో ఆ విమానాలను అడ్డుకోడానికి జపాన్ తమ విమానాలను పంపించలేకపోయింది. 8 గంటలకు హెచ్చరిక సైరన్ ఆగింది. రేడియో కార్యక్రమాలు మళ్లీ మొదలయ్యాయి. 8 గంటల 9 నిమిషాలకు అమెరికా వైమానిక దళం కల్నల్ పాల్ టిబెట్స్ తన బీ-29 విమానం 'ఎనోలా గే' ఇంటర్ కమ్‌లో ఒక ప్రకటన చేశారు. 'మీ గాగుల్స్ తీసుకోండి, వాటిని మీ నుదుటిపై పెట్టుకోండి' అన్నాడు.

## కౌంట్ డౌన్ మొదలవగానే



'కౌంట్ డౌన్ మొదలవగానే, వాటిని మీ కళ్లకు పెట్టుకోండి. మీకు కింద భారీ వెలుగు కనిపించకుండా పోయేవరకూ వాటిని అలాగే ఉంచుకోండి'. విమానం పొట్టలో 3.5 మీటర్ల పొడవు, 4 టన్నుల బరువుతో బ్లూ-వైట్ రంగులతో ఉన్న 'లిటిల్ బాయ్' బాంబు ఉంది. దానిని టాప్ సీక్రెట్ మన్‌హాటన్ ప్రాజెక్ట్ కింద లాస్ అలామోస్, న్యూ మెక్సికోలో ఉన్న ప్రయోగశాలల్లో తయారు చేశారు. దాని తయారీని చాలా రహస్యంగా ఉంచారు. ఎంత రహస్యంగా అంటే, అధ్యక్షుడు రూజ్‌వెల్డ్ మరణించాక, ఉపాధ్యక్షుడు హారీ ట్రూమెన్ కొత్త అధ్యక్షుడి బాధ్యతలు తీసుకునే వరకూ ఆయనకు కూడా దాని గురించి తెలీదు. 'ఎనోలా గే' కుడి రెక్క నుంచి పది మీటర్ల దూరంలో ఒక కిలోమీటర్ వెనుక 'గెట్ ఆర్టిస్ట్' అనే ఇంకో బీ-29 విమానం ఎగురుతోంది. అక్కడ మూడో బాంబర్ కూడా వెళ్తోంది. దానిని జార్జ్ మార్క్‌వర్డ్ నడుపుతున్నారు. ఆయనకు ఫొటోలు తీసే బాధ్యత మాత్రమే అప్పగించారు. సరిగ్గా 8 గంటల 13 నిమిషాలకు 'ఎనోలా గే, బాంబార్డియర్ మేజర్ టామ్స్ ఫేబీకి హెడ్ ఫోన్లో 'ఇటీజ్ ఆల్ యువర్స్' అని కల్నల్ పాల్ టిబెట్స్ సందేశం వినిపించింది.. తర్వాత ఆయన ఇంటర్‌కామ్‌లో 'మీ గాగుల్స్ పెట్టుకోండి' అన్నాడు. ఫేబీకి తన గాగుల్స్ నుంచి టార్గెట్ ఏఓఐ బ్రిడ్జ్ కనిపించగానే, 'ఐ హావ్ గాటిట్' అని అరిచాడు.

## హిరోషిమాపై పడిన లిటిల్ బాయ్



సరిగ్గా 8 గంటల 15 నిమిషాలకు 'ఎనోలా గే' నుంచి బయటకు వచ్చిన లిటిల్ బాయ్ హిరోషిమా మీద పడడం మొదలైంది.. 'ఎనోలా గే' నుంచి లిటిల్ బాయ్ కిందకు రావడానికి 43 సెకన్లు పట్టింది. గాలులు వేగంగా వీస్తుండడంతో అది తన లక్ష్యం ఏఓఐ బ్రిడ్జికి 250 మీటర్ల దూరంలో ఉన్న షీమా సర్జికల్ క్లినిక్ పైన పడింది. అది పేలినపుడు ఆ శక్తి 12,500 టన్నుల టీఎంటీతో సమానంగా ఉంది. ఆ ఉష్ణోగ్రత హఠాత్తుగా 10 లక్షల సెంటీగ్రేడ్‌కు చేరింది. 'ద గ్రేట్ ఆర్టిస్ట్'లో ఉన్న పైలెట్ మేజర్ చార్లెస్ స్వీనీ పైనుంచి చూసినపుడు విశాలంగా ఉన్న ఒక అగ్నిగోళం ఏర్పడడం కనిపించింది. ఒకే ఒక్క క్షణంలో నగరంలోని కాంక్రీట్ భవనాలు తప్ప భూమిపై వస్తువులన్నీ మాయమైపోయాయి. విస్ఫోటనం తీవ్రతతో గ్రౌండ్ జీరో నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్ని భవనాల కిటికీ అద్దాలూ ముక్కలైపోయాయి.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది.?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్



బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## బాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

జపాన్ నౌకా దళం డ్రాఫ్ట్‌మెన్ సుతోమూ యామాగూచీ దృష్టి పైన ఎగిరే విమానంపై పడింది.




విమానం నుంచి ఒక చిన్న నల్లటి వస్తువు కింద పడుతుండడం కనిపించింది. తర్వాత క్షణంలోనే అతడికి కళ్ల ముందు చూపు పోయేంత వెలుగు వచ్చింది. అతడి అవయవాలన్నీ పనిచేయడం మానేశాయి. దాంతో చేతులతో కళ్లు మూసుకున్న అతడు నేలపై బోర్లా పడిపోయాడు. కింద భూమి కంపించడంతో యామాగూచీ సుమారు అర మీటరు ఎత్తుకు ఎగిరిపడ్డాడు. తను తిరిగి కళ్లు తెరిచినప్పుడు చుట్టూ అంధకారం అలుముకుని ఉంది. హఠాత్తుగా అతడికి తన ఎడమ వైపున, ఎడమ చేతి దగ్గర భరించలేనంత వేడిగా అనిపించింది. వాంతి చేసుకోవాలనిపిస్తోంది. కళ్లు తిరుగుతున్నాయి. స్పృహ తప్పుతోంది. అప్పుడే అతడికి కొంత దూరంలో ఒక చెట్టు కనిపించింది. దాని ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి ఉన్నాయి. ఆ చెట్టు వరకూ వెళ్లడానికి అతడు తన బలమంతా ఉపయోగించాడు. ఎలాగోలా అక్కడికి చేరుకుని దాని మొదలు దగ్గర కూచున్నాడు. అప్పటికే అతడి గొంతు పూర్తిగా ఎండిపోయింది. దాహంతో తపించి పోతున్నాడు.

## బతికి బయటపడినా

హిరోషిమా తూర్పు ప్రాంతంలో ఒక రైలు నగరం వైపు వస్తోంది. సైనికులు హఠాత్తుగా వెళ్తున్న ఆ



రైలును ఆపేశారు. లోపల ఉన్న వాళ్లందర్నీ కిందకు దించేసి వెళ్లిపొమ్మన్నారు. డబ్బాలను ఇంజన్ నుంచి వేరు చేసి, అక్కడే ఆపేశారు. కానీ ఇంజన్ మాత్రం ముందుకెళ్లిపోయింది. కానీ అది ఎంతో దూరం వెళ్లలేకపోయింది. ఎందుకంటే కాలినడకన వెళ్లే వారితో ఆ రైల్వే లైన్ అంతా నిండిపోయి ఉంది.వారిలో కొంతమంది ముఖం నుంచి చర్మం ఊడిపోయింది. కొంతమంది చేతులు విరిగిపోయి శరీరానికి వేలాడుతున్నాయి. కొంతమంది చాలా నెమ్మదిగా నడుస్తున్నారు. వాళ్లందరి నోటి నుంచి ఒకే మాట వస్తోంది. 'నీళ్లు.. నీళ్లు కావాలి.'

## నేను చనిపోతానా.?

అణుబాంబు విస్ఫోటనంతో ఏర్పడిన మేఘాల వల్ల సుమారు 11 గంటలకు హిరోషిమాలో భారీ వర్షం కురవడం మొదలైంది. ఆ వర్షం నల్లగా పడుతోంది. దానిలో దుమ్ము, ధూళి, విస్ఫోటనంతో ఉత్పన్నమైన రేడియో ధార్మిక లక్షణాలు ఉన్నాయి. నిజానికి, ఆ వర్షం చిక్కగా ఉన్న నల్లటి రంగులా ఉంది. గ్రీజులా ఉన్న ఆ వర్షంతో గోడలపై, బట్టలపై మరకలు పడ్డాయి. అక్కడ ఆకులు లేని చెట్టు కింద కూచున్న యామాగూచీ మాత్రం రేడియో యాక్టివ్ వర్షంలో తడవకుండా ఉండగలిగాడు. కాస్త దూరంలోనే ఒక గుంత కనిపించిండంతో అక్కడికి పాక్కుంటూ వెళ్లాడు. అక్కడ ఒక మహిళ ఉంది. ఆమె బట్టలన్నీ కాలిపోయాయి. చర్మం కూడా కమిలి ఎర్రగా అయిపోయింది. ఆమె లేవాలని ప్రయత్నించింది. కానీ పడిపోయింది. లేవలేని స్థితిలో 'సాయం చేయండి, సాయం చేయండి' అంటోంది. యామాగూచీని చూడగానే గొంతు తెచ్చుకున్న ఆమె 'నేను చనిపోబోతున్నానా' అని అడిగింది. అప్పుడే అక్కడకు ఇద్దరు విద్యార్థులు వచ్చారు. వాళ్లకేం కాలేదు. వాళ్లు యామాగూచీతో 'మీరు బాగా కాలిపోయినట్టు కనిపిస్తున్నారు' అన్నారు. యామాగూచీ తన ముఖాన్ని మెల్లగా తడుముకున్నాడు. చర్మం ఊడి చేతికి వస్తున్నట్టు అనిపిస్తోంది. నల్లగా అయిపోయిన తన చేతులు అంతకంతకూ వాచిపోతున్నాయి. ఆ విద్యార్థులు యామాగూచీని తీసుకుని క్లినిక్ చేరారు. అక్కడ కాలిపోయిన శవాలు ఉన్నాయి. కొంతమంది చేతులు కాస్త కదులుతున్నాయి. కానీ ఎక్కువ మంది శరీరాలు ఎలాంటి చలనం లేకుండా ఉన్నాయి. అక్కడ ఒక కంపౌండర్ యామాగూచీ ముఖంపై తెల్లటి క్రీమ్ రాశాడు. చేతికి కట్టు కట్టాడు. అక్కడ రెండు బిస్కెట్లు, కొన్ని నీళ్లు ఇచ్చారు. బిస్కెట్ కొరకగానే అతడు వాంతి చేసుకున్నాడు.



## హిరోషిమా విధ్వంసం చూసిన మొదటి విలేఖరి

స్థానిక విలేకరి 37 ఏళ్ల సాతోషీ నాకామురా ఆరోజు హిరోషిమాకు కాస్త దూరంలో ఉన్న తన స్నేహితుడి ఇంటికి వెళ్లడం వల్ల ప్రమాదం తప్పించుకున్నారు. హిరోషిమాపై అణుబాంబు పడినప్పుడు, ఆ ప్రభావంతో ఆయన నేలమీద పడ్డారు. తన ముఖానికి పగిలిన అద్దాలు గుచ్చుకున్నాయి. తర్వాత నాకామురా తన సైకిల్ తీసుకుని హిరోషిమా వైపు బయల్దేరారు. నాకామురా హిరోషిమా విధ్వంసాన్ని చూసిన తొలి విలేకరి అయ్యారు. ఆయన డోమీ వార్తా ఏజెన్సీకి ఒకాయామా ఆఫీసు నుంచి మొదటి వార్త డిక్టేట్ చేశారు. '8 గంటల 16 నిమిషాలకు శత్రువులు రెండు విమానాల్లో హిరోషిమాపై ఒక ప్రత్యేక బాంబు వేశారు. హిరోషిమా మొత్తం నాశనం అయిపోయింది. సుమారు లక్షా 70 వేల మంది చనిపోయారు' అని చెప్పారు. ఈ వార్త విన్న డోమీ బ్యూరో చీఫ్, నాకామురాతో అది నిజం కాదేమో అన్నారు. ఒక్క బాంబు వల్ల హిరోషిమాలో అంత మంది చనిపోతారా? నీ రిపోర్టులో మృతుల సంఖ్య మార్చాలని చెప్పారు. ఎందుకంటే సైన్యం దాన్ని



అంగీకరించడానికి సిద్ధంగా లేదు. దాంతో కోపం వచ్చిన నాకమూరా టెలిఫోన్లోనే 'సైనికులు మూరు?లు' అని గట్టిగా అరిచాడు.

## మూడు రోజుల తర్వాత నాగసాకి మీద పడిన 'ఫ్యాట్ మ్యాన్'

1945 ఆగస్టు 9 మధ్యాహ్నం. జపాన్‌లోని మరో నగరం నాగసాకిలో బీ-29 బాంబర్లు రెండో ఆటం బాంబు జారవిడిచాయి. అది కిందకు చేరడానికి 43 సెకన్లు పట్టింది. బాంబు విస్ఫోటనంతో కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ ధ్వంసమైపోయింది. ఉష్ణ కిరణాలు మనుషుల శరీరంలోని ప్రతి నీటిబొట్టునూ ఆవిరి చేశాయి. క్షణంలోనే చాలా మంది చనిపోయారు, జంతువులు మాడిపోయాయి. పేలుడు తీవ్రతకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇళ్ల అద్దాలు కూడా ముక్కలైపోయాయి. విస్ఫోటనంతో ఎగసిన వెలుగు కొన్ని సెకన్లే ఉన్నా, దానివల్ల ఏర్పడిన వేడి చర్మంపై థర్డ్ డిగ్రీ బర్న్స్ వచ్చేలా కాల్చేసింది. బాంబు పడిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో షిరోయామా ప్రైమరీ స్కూల్లో కాంక్రీట్ స్తంభాలు తప్ప వేరే ఏం మిగల్లేదు. అక్కడే నిలబడ్డ చియోకో ఇగాషిరా భయంకరమైన పేలుడు శబ్దాన్ని విన్నాడు. అప్పుడు తన వీపు నుంచి కొంత భాగం ఎగిరిపోయినట్టు అతడికి అనిపించింది. ఇగాషిరా వెంటనే కూతురికి తన శరీరాన్ని అడ్డుపెట్టి కవర్ చేశాడు. ఆ సమయంలో ఆమె తలపై వెంట్రుకలన్నీ నిక్కబొడుచుకున్నాయి. కనుబొమల్లో ఒక్క వెంట్రుక కూడా



మిగల్లేదు. ఇగాషిరా సాయం కోసం అరవాలని ప్రయత్నించాడు. కానీ తన నోటి నుంచి మాట రాలేదు.

## క్షణంలో నాగాసాకి నేలమట్టం

బాంబు పడిన కేంద్రానికి కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ వేడికి ఆవిరైపోయింది. అన్నీ కాలి బూడిదైపోయాయి. మైక్రో సెకను లోపలే నాగాసాకీ జైలులోని మూడు భవనాలు నేలమట్టం అయ్యాయి. జైల్లో ఉన్న ఒక్కరు కూడా బతకలేదు. రూట్ నంబర్ 206లో కరెంటుతో నడిచే ట్రామ్ నామరూపాలు లేకుండా పోయింది. నాగసాకీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో డాక్టర్ తకాషీ నగాయీ తన తరగతిలో ప్రాక్టీస్ చేయించడం కోసం కొన్ని ఎక్స్ రే ఫిల్ములు వెతుకుతున్నారు. అప్పుడే అతడికి చూపు పోగొట్టేంత వెలుగు కనిపించింది. ఆ పేలుడు తీవ్రతతో కిటికీ అద్దాలు పగిలి గది లోపలికొచ్చి పడ్డాయి. ఆ కిటికీల నుంచి గాలి వేగంగా లోపలికొచ్చింది. డాక్టర్ తకాషీ గాల్లో ఎగిరి పడ్డారు. ఆయన ముఖంపై కుడివైపు కోసుకుపోయింది. ముఖమంతా వేడిగా ఉన్న రక్తం



కారుతోంది. అంతగా గాయపడ్డా తనకు ఎలాంటి నొప్పీ లేకపోవడం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది.

## ఒకటిన్నర కిలోమీటర్ దూరం వరకూ

ఆస్పత్రి బయట ఏ వస్తువూ గుర్తించేలా లేదు. అక్కడే ఉన్న సునియో తోమీతా కింద పడిన తన స్నేహితుడు కామోతోను తన భుజాలపై ఎత్తుకోడానికి ప్రయత్నించాడు. కానీ అతడి చేతులకు స్నేహితుడి మాంసం మాత్రమే వచ్చింది. కామోతో మళ్లీ కింద పడిపోయాడు. చనిపోతున్న వారికి, చనిపోయిన వారికి నోటి నుంచి రక్తం వచ్చింది. తోమీతా వాళ్ల మధ్యకు వెళ్లి నీళ్లు అందించాడు. వారికి ఏం కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. కానీ కాసేపటికి అతడు, ప్రొఫెసర్ సికీ మాత్రమే ప్రాణాలతో మిగిలారు. ఆయన చుట్టూ సుమారు 20 శవాలు పడున్నాయి. ఎక్కడ చూసినా మంటలు చెలరేగుతున్నాయి. విస్ఫోటనం జరిగిన స్థలం నుంచి సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఒక టార్పెడో ఫ్యాక్టరీలో మిత్సుయిూ తకీనో కూడా స్పృహతప్పి నేలపై పడిపోయింది. ఆమెకు స్పృహ వచ్చినపుడు చుట్టూ జనాల అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. ఆమె పైనంతా శిథిలాలు పడున్నాయి. ఆమె కష్టంగా తన కుడి చేతిని తప్పించగలిగింది, కానీ కింద నేలపై ఆమెకు తడిగా ఏదో తగిలింది. తడిమి చూసినపుడు, నేలపై తన రక్తమే ఉందని, తను రక్తపు మడుగులో ఉన్నానని ఆమెకు తెలిసింది.

**( క్రేక్ కోలీ పుస్తకం 'నాగాసాకీ', జేమ్స్ డెల్‌గా ర్డో పుస్తకం 'న్యూక్లియర్ డాన్', చికాసావు మోరాసామీ పుస్తకం 'ద వైట్ స్కై ఇన్ హిరోషిమా' ఆధారంగా )**

# రోజ్ వాటర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే..

## ప్రతి రోజూ వాడేస్తారు..!



రోజ్ వాటర్‌లో ఎన్నో ఔషద గుణాలు నిండివున్నాయి.. అందుకే దీనిని ఎక్కువగా చర్మ సంరక్షణకు ఉపయోగిస్తారు. కానీ, మీకు తెలుసా.. ఈ రోజ్ వాటర్ తాగితే కూడా అనేక అనారోగ్య సమస్యలు తగ్గిపోతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవి ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించడానికి సహాయపడతాయి. రోజు మనం రోజ్ వాటర్ తాగితే, శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో వివరంగా తెలుసుకుందాం.. రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి3, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,రోజూ తగిన మోతాదులో రోజ్ వాటర్ తాగితే, అది మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి3, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,రోజూ తగిన మోతాదులో రోజ్ వాటర్ తాగితే, అది మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ప్రతిరోజూ రోజ్ వాటర్ తాగడం వల్ల కడుపు జీర్ణక్రియ పరిపూర్ణ స్థితిలో ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది. గొంతు నొప్పి ఉన్నవారు రోజ్ వాటర్‌ను తమ ఆహారంలో చేర్చుకోవటం వల్ల సమస్య త్వరగా నయమవుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ప్రతిరోజూ రోజ్ వాటర్ తాగడం వల్ల కడుపు జీర్ణక్రియ పరిపూర్ణ స్థితిలో ఉంటుందని అనేక పరిశోధనల్లో తేలింది. గొంతు నొప్పి ఉన్నవారు రోజ్ వాటర్‌ను తమ ఆహారంలో చేర్చుకోవటం వల్ల సమస్య త్వరగా నయమవుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి రోజ్ వాటర్ ఉత్తమ ఎంపిక. శీతాకాలంలో మన రోగనిరోధక శక్తి తరచుగా

చేసుకోవాలనుకుంటే, ఖచ్చితంగా రోజ్ వాటర్ తాగాలని చెబుతున్నారు. రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి రోజ్ వాటర్ ఉత్తమ ఎంపిక. శీతాకాలంలో మన రోగనిరోధక శక్తి తరచుగా బలహీనపడుతుంది. మీరు కూడా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవాలనుకుంటే, ఖచ్చితంగా రోజ్ వాటర్ తాగాలని చెబుతున్నారు. రోజ్ వాటర్ లో శక్తివంతమైన క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని రక్షిస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్లను తొందరగా తగ్గిస్తాయి. అందుకే రోజ్ వాటర్ ను తరచుగా వివిధ సహజ, ఔషధ చికిత్సలలో ఉపయోగిస్తారు. కండ్లకలకు తగ్గించడానికి వాడే కంటి చుక్కలలో రోజ్ వాటర్ ను ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ లో ఉండే క్రిమినాశక, అనాల్జేసిక్



లక్షణాలు కంటి

ఉపయోగిస్తారు. కండ్లకలకు తగ్గించడానికి వాడే కంటి చుక్కలలో రోజ్ వాటర్ ను ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ లో ఉండే క్రిమినాశక, అనాల్జేసిక్ లక్షణాలు కంటి వ్యాధులను నయం చేస్తుంది. గులాబీ రేకులు, గులాబీ నూనెలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి.

ఈ యాంటీఆక్సిడెంట్లు సంభావ్య లిపిడ్ పెరాక్సిడేషన్ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.గులాబీ రేకులు, గులాబీ నూనెలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు సంభావ్య లిపిడ్





బలహీనపడుతుంది. మీరు కూడా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం

వ్యాధులను నయం చేస్తుంది. రోజ్ వాటర్ లో శక్తివంతమైన క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని

రక్షిస్తాయి. అలాగే ఇన్ఫెక్షన్లను తొందరగా తగ్గిస్తాయి. అందుకే రోజ్ వాటర్ ను తరచుగా వివిధ సహజ, ఔషధ చికిత్సలలో

పెరాక్సిడేషన్ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

## బాదం పప్పుతో ప్రేమను వ్యక్తపరచండి..! ఆరోగ్యాన్ని కాపాడండి..!



ఆరోగ్యానికి బాదం పప్పు కాలిఫోర్నియా బాదం పప్పు పెట్టెతో ఈ రుచికరమైన నట్స్ అవసర మైన పోషకాలతో నిండి ఉన్నాయి. ఇవి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి ఆరోగ్యకరమైన మార్గంగా ఉంటాయి.

### పోషకాలతో నిండిన బాదం

15 ముఖ్యమైన పోషకాలతో నిండి ఉండే కాలిఫోర్నియా బాదంలో సమృద్ధిగా విటమిన్ %జు%, మెగ్నీషియం, డైటరీ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ సహజ వనరులు ఉంటాయి. నట్స్ రాజుగా పిలువబడే బాదం గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు నిర్వహణకు కూడా సహాయపడుతుంది. అంతే కాక రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బాదం ఆరోగ్యకరమైన జీవన విధానంలో సరళమైన, శక్తివంతమైన సాధనంగా నిలుస్తుంది.

### బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్

బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ తన దినచర్యలో బాదం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ తెలిపారు. నాకు ప్రేమను చూపించడం అంటే నా ప్రియమైన వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం. నా కుటుంబం నేను కాలిఫోర్నియా బాదం వంటి సహజమైన ఆహారాలతో సమృద్ధిగా సమతుల్య ఆహారం తీసుకుంటాము. ఈ పోషక దట్టమైన నట్స్ చిన్నప్పటి నుండి నా ఆహారంలో ఒక భాగం. నా కుమార్తె కూడా వాటి నుండి ప్రయోజనం పొందేలా చూసుకుంటాను.

### మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్

మాక్స్ హెల్త్‌కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్ రితికా సమాద్దార్ వాటి పోషక విలువను నొక్కి చెప్పారు. నేను ఎల్లప్పుడూ బాదం వంటి సహజమైన ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చాలని భావిస్తాను. అవి డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్ వంటివి జీవితంలో వ్యాధులను నిర్వహించడానికి సహాయపడతాయి. కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాల రక్తంలో చక్కెర ప్రభావాన్ని బాదం తగ్గిస్తుందని, అదేవిధంగా ఇన్సులిన్ స్థాయిలను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు చూపిస్తున్నాయి.

### ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా

ఫిట్‌నెస్ నిపుణుడు యాస్మిన్ కరాచీవాలా కూడా బాదంను రోజువారీ చిరుతిండిగా సమర్థిస్తున్నారు. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు నిండి ఉన్నాయి. ఇవి శక్తి స్థాయిలను పెంచి కండరాల నిర్వహణకు అవసరమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. ఇవి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఖచ్చితమైన చిరుతిండిగా తీసుకుంటే మంచిది.

### న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్

న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి వాటి బహుముఖ ప్రజ్ఞను హైలైట్ చేస్తుంది. బాదం ఆరోగ్యానికి గొప్ప బహుమతి. ఇవి గుండె ఆరోగ్యాన్ని, బరువు నిర్వహణను, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఆహారం మన మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది కాబట్టి.. నేను ఎల్లప్పుడూ బాదంను సమతుల్య భోజన ప్రణాళికలో చేర్చాలని సిఫార్సు చేస్తాను.

### నటి శ్రియా శరణ్

నటి శ్రియా శరణ్ బాదం పట్ల తన ప్రేమను పంచుకుంది. బాదం మంచి ఆరోగ్యానికి చిహ్నం. ఇది నాకు చిరుతిండి. నేను ఎల్లప్పుడూ నాతో ఒక పెట్టెను తీసుకెళ్తాను. శక్తివంతంగా ఉండటానికి, నా బరువును నిర్వహించడానికి బాదంని తింటాను.

### చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్

చర్మ నిపుణుడు, కాస్మెటాలజిస్ట్ డాక్టర్ గీతికా మిట్టల్ వాటి చర్మ సంరక్షణ ప్రయోజనాలను ఎత్తి చూపారు. బాదంలో విటమిన్ %జు%, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉన్నాయి. ఇవి వృద్ధాప్య నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. బాదంను రోజూ తీసుకోవటం వల్ల చర్మ ఆకృతి మెరుగుపరుతుంది. అదేవిధంగా %ఖఎ% నష్టం నుండి రక్షిస్తుంది.

### నటి వాణి భోజన్

దక్షిణ భారత నటి వాణి భోజన్ వేడుకలలో బాదంను ఖచ్చితంగా చేర్చుతానని చెప్పారు. నేను ఆరోగ్యకరమైన ట్రీట్‌లను తయారు చేయడం ద్వారా వాలెంటైన్స్ డేను ప్రత్యేకంగా చేయాలని నమ్ముతున్నాను. బాదం రుచికరమైనది, కరకరలాడేది, దాదాపు దేనితోనైనా బాగా కలిసిపోతుంది. నాకు ఇష్టమైన డెజర్ట్‌లలో ఒకటి చాక్లెట్, బాదం మిల్క్. ఇది రుచికరమైనది, పోషకమైనది కూడా.

ఆయుర్వేద నిపుణుడు మధుమిత కృష్ణన్ వాటి సంపూర్ణ ప్రయోజనాలను వివరిస్తూ ఇలా అన్నారు. ఆయుర్వేదం ఎల్లప్పుడూ మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాదంను వాడాలని చెప్పింది. ఇవి చర్మపు మెరుపును పెంచుతాయి. జీవశక్తిని మెరుగుపరుస్తాయి. ఇవి ఆలోచనాత్మకమైన బహుమతిగా నిలుస్తాయి. న్యూట్రిషనిస్ట్ డాక్టర్ రోహిణి పాటిల్ రోజువారీ ఆహారంలో వాటిని చేర్చడాన్ని సమర్థిస్తున్నట్టు తెలిపారు. నేను ఎల్లప్పుడూ నా క్లయింట్‌లకు బాదం వంటి సహజమైన ఆహారాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచిస్తాను. ICMR-NIN డైటరీ మార్గదర్శకాలు కూడా మంచి ఆరోగ్యం కోసం పోషకమైన రోజువారీ చిరుతిండిగా బాదంను గుర్తించాయి. ఈ వాలెంటైన్స్ డేలో సాధారణ బహుమతులకు మించి.. కాలిఫోర్నియా బాదం యొక్క క్యూరేటెడ్ బాక్స్‌ను ఎంచుకోండి. వాటి సంతృప్తికరమైన కరకరలాడే, సమృద్ధిగా ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు మీ ప్రత్యేకమైన వారికి ప్రేమ, శ్రద్ధ చూపించడానికి వాటిని అర్థవంతమైన మార్గంగా నిలుపుతాయి.

# పొద్దున్నే ఖాళీ కడుపుతో వీటిని తిన్నారో.. కైలాసానికి టికెట్ కన్ఫార్మ్ అయిపోద్ది!

ఉదయం ఖాళీ కడుపుతో కొన్ని ఆహారాలు తినడం ఆరోగ్యానికి హానికరమని వైద్యులు అంటున్నారు. ఎందుకంటే ఇవి శరీరానికి తీవ్రహాని కలిగిస్తాయి. సాధారణంగా ఉదయం నిద్ర లేవగానే చాలా మందికి టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. ఇది చాలా సాధారణం. కానీ వీటిని ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. టీ, కాఫీలలో టానిన్లు, కెఫిన్ వంటి పదార్థాలు ఉంటాయి. అవి కడుపులో ఆమ్లాల ఉత్పత్తిని పెంచుతాయి. ఇది వాపు, అల్సర్లు, గ్యాస్ట్రిక్ సమస్యలను కలిగిస్తాయి. కొంతమందికి ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల వికారం, తలనొప్పి వంటి సమస్యలు కూడా వస్తాయి. ఇది టీ లేదా కాఫీ తాగే వారికే కాదు, కొంతమంది ఉదయం నిద్రలేవగానే స్వీట్లు వంటి నూనెతో చేసిన ఆహార పదార్థాలను తీసుకుంటూ ఉంటారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఇలా ఉదయం ఖాళీ కడుపుతో ఎలాంటి ఆహారాలు తినకూడదో? ఆ వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..

### పరగడుపున స్వీట్లు తింటే ఏమవుతుంది?

సాధారణంగా చాక్లెట్, తీపి స్నాక్స్ ఖాళీ కడుపుతో తినకూడదు. వాటిలో చక్కెర అధికంగా ఉంటుంది. ఈ రకమైన పదార్థాల వినియోగం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలలో అకస్మాత్తుగా పెరుగుదలకు కారణమవుతుంది. దీనివల్ల ఇన్సులిన్ స్థాయిలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ప్రమాదకరం. అంతేకాకుండా, ఖాళీ కడుపుతో చక్కెర తీసుకోవడం వల్ల కూడా బరువు పెరుగుతారు.

### పెరుగు తినడానికి ఉత్తమ సమయం ఏది?

పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ ఖాళీ కడుపుతో పెరుగు తినకూడదు. పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. దీనివల్ల కడుపులో ఆమ్లాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది కడుపులో మంటను కూడా కలిగిస్తుంది. భోజనం తర్వాత లేదా రాత్రి పడుకునే ముందు పెరుగు తీసుకోవడం మంచిది.సాధారణంగా, ఖాళీ కడుపుతో ట్యాబ్లెట్స్ తీసుకోకూడదు. ఇవి కడుపులోని ఆమ్లంతో కలిసిపోయి కడుపు పొరను దెబ్బతీస్తాయి. దీనివల్ల అల్సర్లు, రక్తస్రావం వంటి సమస్యలు వస్తాయి. డాక్టర్ సూచించినట్లయితే కొన్ని ప్రత్యేక ట్యాబ్లెట్స్ మాత్రమే ఖాళీ కడుపుతో తీసుకోవాలి. కానీ సాధారణంగా ఆహారం తిన్న తర్వాతే ట్యాబ్లెట్స్ తీసుకోవడం మంచిది.

ఖాళీ కడుపుతో అరటిపండ్లు తినకూడదు అరటిపండ్లలో మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఉదయం ఖాళీ కడుపుతో అరటిపండ్లు తింటే, రక్తంలో మెగ్నీషియం స్థాయి అకస్మాత్తుగా పెరుగుతుంది. దీని వల్ల గుండె దెబ్బతింటుంది. ఉదయం కాకుండా మధ్యాహ్నం భోజనం తర్వాత లేదా సాయంత్రం వేళ అరటిపండ్లు తినడం మంచిది.

### ఖాళీ కడుపుతో టమోటాలు తినడం మంచిది కాదు

టమోటాలను ఖాళీ కడుపుతో తినకూడదు. వాటిలో టానిక్ ఆమ్లం ఉంటుంది. ఇది కడుపులో స్రవించే ఆమ్లంతో కలిసిపోయి నష్టాన్ని కలిగిస్తుంది. కాబట్టి, వంటల్లో వీటిని ఇతర ఆహారాలతో కలిపి తీసుకోవడం మంచిది.

ఖాళీ కడుపుతో కారంగా ఉండే ఆహారం తినొద్దు ఖాళీ కడుపుతో కారంగా ఉండే ఆహారాలు తినడం వల్ల కడుపులో మంట, అల్సర్లు వస్తాయి. కారంగా ఉండే ఆహారాలలో ఉండే క్యాప్సైసిన్ కడుపు పొరను చికాకుపెడుతుంది. దీనివల్ల కడుపులో నొప్పి, మంట వస్తుంది.

### శీతల పానీయాలు తాగొద్దు

ఖాళీ కడుపుతో కూల్ డ్రింక్స్ తాగడం వల్ల కడుపులో గ్యాస్ సమస్యలు వస్తాయి. సాఫ్ట్ డ్రింక్స్ లో కార్బన్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కడుపులో గ్యాస్ ఉత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల కడుపులో



ఉబ్బరం, నొప్పి వస్తుంది.

ఈ కారణాలన్నింటి దృష్ట్యా ఉదయం వేళ ఆరోగ్యకరమైన ఆహారం తినడం చాలా ముఖ్యం. కాబట్టి ఇడ్లీ, దోస, పొంగల్ వంటి తేలిక పాటి ఆహారాలు తినడం ఆరోగ్యానికి మంచిది.

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో...

## 150 మంది అన్నార్తులకు అన్నదానం

**- గత 1486వ రోజులుగా.**

**“మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్” సేవా కార్యక్రమం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణానికి చెందిన “మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్” ఆధ్వర్యంలో ఆదివారం రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు, అన్నార్తులకు, భక్తులకు,యాచకులకు అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించబడింది. దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమం ఇప్పటికే 1486వ రోజును చేరుకుంది. ఆదివారం అన్నదాతలుగా హైదరాబాద్ వాసులు కట్ట శంకరయ్య కుటుంబసభ్యులు కుమారుని పుట్టినరోజు సందర్భంగా, మర్రిగడ్డకు చెందిన ఇందూరి అరవింద్- హారిత దంపతులు పెళ్లిరోజు సందర్భంగా, పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి - రామేశ్వర రావు దేశ్ పాండే దంపతులు దానం చేశారు.

**- శాశ్వత దాతలుగా**

జువ్వాడి వెంకటేశ్వరరావు - స్నేహలత, ప్రతాప్ సంపత్ - స్వప్న,నగుబోతు రవీందర్ - జ్యోతి, గణాచారి మఠం శైలజ - సాంబశివు, దేవరాజు ఉమ - బాలచందర్ రాజు దంపతులు, అలాగే రామడుగు శ్రీలత, ఆమె కుమారులు,కోడళ్లు ప్రజ్ఞ - శరత్ చంద్ర, శిరీష - సాయిచంద్ర, శర్వాణి - రవిచంద్ర దంపతులుబీ చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ (హైదరాబాద్ వాసులు) ఈ సేవా కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు.అన్నదానంలో భాగంగా ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్, నక్క వేణు, పసుల శ్రీనివాస్, మధు కవిత, ఏలేశ్వరపు సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక సందర్భాల్లో దానం చేయదలచినవారు ట్రస్ట్‌ను సంప్రదించవచ్చని నిర్వాహకులు మధు మహేష్ కోరారు.

## ఓల్డ్ బోయిన్ పల్లిలో

# భాజపా కార్యాలయం ప్రారంభం: ఈటెల



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ గ్రేటర్ హైదరాబాదులో దూకుడు పెంచింది.ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తున్న బిజెపి నేతలు స్థానిక ప్రజలకు అండగా నిలిచేందుకు కసరత్తు చేశారు. మేడ్చల్ జిల్లా బిజెపి కార్యాలయంను బోయినపల్లిలో ఏర్పాటుచేసిన నాయకులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ వచ్చారు.తాజాగా ఆ కార్యాలయం మూసివేయడంతో బోయినపల్లి బిజెపి నాయకులకు పార్టీ కార్యాలయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇదే విషయాన్ని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లిన స్థానిక నాయకుడు ఎనువుల తిరుపతి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన ఆయన స్థానిక బోయినపల్లిలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో తన సొంత ఖర్చులతో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన ఆయన ఎంపీ ఈటెల రాజేందర్ తో నిన్న ఆదివారం ఉదయం 9:45 నిమిషాలకు ప్రారంభించారు.ఇలా ప్రజలకు పార్టీ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు అటు ఎంపీ దృష్టిలో ఆయన మంచి మార్కులు కొట్టేశాడు ఎనుగుల తిరుపతి.సుదీర్ఘ కాలం పాటు బిజెపి కోసం పనిచేసిన ఆయన ఎంపీ ఈటల రాజేందర్ కావడంతో కాస్త కలిసొచ్చినట్లుగా తెలుస్తోంది.నేరుగా ఆయనతో సంబంధాలు కలిగి ఉన్న తిరుపతి పార్టీ కోసం మరింత వేగంగా పనిచేస్తున్నారు. మరోవైపు కూకట్పల్లి నియోజకవర్గంలో బోయినపల్లి డివిజన్ భాగం కావడంతో డివిజన్ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిధులు తీసుకురావాలని ఎంపీ ఈటల రాజేందర్ సాయంతో స్థానిక జిహెచ్ఎంసి అధికారుల పై కాస్త ఒత్తిడి కూడా పెంచారు. ఇలా ఒక్కో అడుగు ముందుకు వేస్తూ తనదైన శైలిలో బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నాడు తిరుపతి. గతంలో బిజెపి పార్టీ బోయినపల్లి టికెట్ను ఆశించి ఎన్నికల్లో నిలిచి గెలుపుకు ఆమడ దూరంలో ఓటమిని చవిచూసిన,తాజాగా తనదైన శైలిలో ప్రజల్లో నిలిచి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఉత్సాహంతో ఉన్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే స్థానిక ప్రజల కోసం పార్టీ నాయకుల కోసం అవసరమైన పార్టీ కార్యాలయాన్ని ఆయన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ఈ కార్యాలయంలో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం వాటిపై పోరాటం చేయడం అధికారులను నిలదీయడం ఈ ఆఫీస్ నుండి చేపట్టేందుకు అవకాశాలు కనిపిస్తున్నాయి. సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్ పల్లిలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా నూతన కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఓల్డ్ బోయిన్ పల్లి ప్రజల సమస్యల పరిష్కారానికి బిజెపి కార్యాలయం వారధిగా సేవలు అందించనున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రేటర్ లో భాజాపా అత్యంత పటిష్ఠంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. హైడ్రా పేరిట హస్మత్ పెట్ చెరువు సమీప ప్రాంతాల ప్రజలను ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేసిందని ఆయన గుర్తు చేశారు. హైదరాబాధితులకు భాజపా అండగా నిలిచిందని మరో సారి గుర్తు చేశారు. మరోవైపు బిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాల పై ఈటెల రాజేందర్ తీవ్ర విమర్శలు చేశారు. పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రము పూర్తిగా భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన 16 నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి, కూల్చివేతల పర్వం చేపట్టి అభాసుపాలైందని పేర్కొన్నారు. ఇక భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే దిశగా బోయినపల్లిలో ఏర్పాటు చేసిన కార్యాలయం నుండి కార్యాచరణ ప్రారంభం కానుందని ఆయన ఆకాంక్షించారు. పార్టీ నేతలకు కార్యకర్తలకు ఇటు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం చేసే దిశగా అడుగులు వేస్తామని స్థానిక బిజెపి నేత తిరుపతి స్పష్టం చేశారు.బిజెపి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎంపీ ఈటలతో పాటుజిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం ఇన్చార్జి మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి నాగేశ్వరరావు, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్, పప్పు పటేల్, రమేష్ గిరివర్ధన్ రెడ్డి, సూర్యారావు, నల్లోల శేఖర్, మైపల్ రెడ్డి, చంద్రశేఖర యాదవ్, మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూడూరులో ఘనంగా శ్రీ శివ్వంపేట పోచమ్మ-మైసమ్మ బోనాల ఉత్సవాలు

**మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు**



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) మేడ్చల్ మున్సిపల్ పరిధి పూడూరు గ్రామంలో మూడు సంవత్సరాలకు ఒక్కసారి వైభవంగా నిర్వహించే శ్రీ శివ్వంపేట పోచమ్మ-మైసమ్మ బోనాల ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి పాలకుర్తి శివప్రసాద్ అమ్మవార్లను నూతన వస్త్రాలతో సుందరంగా అలంకరించారు.ఆనవాయితీ ప్రకారం గ్రామంలోని వైశ్యులు అమ్మవారికి మొదటి బోనం సమర్పించారు. మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ బట్టు నాగిరెడ్డి కుటుంబ సభ్యులతో,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కంభం వెంకట్ రాజ్ తనయుడు కంభం అంజన్ రాజ్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున శ్రీ శివ్వంపేట పోచమ్మ- మైసమ్మ దుర్గమ్మ, ముత్యాలమ్మలకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కోలాహాలంతో ఆలయ పరిసరాలల్లో సందడి నెలకొంది. ఈ సందర్భంగా పూడూరులో పండుగ వాతావరణం నెలకొంది.

## వేములవాడ అగ్రహారంలో

# హనుమాన్ ఆలయ అభివృద్ధికి శంకుస్థాపన

**- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**

వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారంలో ఉన్న శ్రీ హనుమాన్ దేవాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం నాడు నిర్వహించబడింది. సుమారు రూ. 31 లక్షల వ్యయంతో ఆలయంలో ప్రాకార గోడ (సాలహారము),ఆర్చీ నిర్మాణం చేపట్టనున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మాట్లాడుతూ “వేములవాడ రాజన్న ఆలయాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తూ వస్తున్నాం. భక్తుల సౌకర్యార్థం, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఆంజనేయ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించాం. త్వరలోనే మూడు అంతస్తుల గోపుర నిర్మాణాన్ని ప్రారంభిస్తాం,” అని తెలిపారు. అలాగే మామిడిపల్లి శ్రీ సీతారామచంద్ర ఆలయంలో



కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, వేములవాడ పట్టణ అభివృద్ధికి ఇప్పటికే రూ.150 కోట్లు కేటాయించామని, అందులో 47 కోట్లు కలెక్టర్ ఖాతాలో జమగా ఉన్నాయని పేర్కొన్నారు. అన్నదాన సత్రం నిర్మాణానికి,



ఆలయ సౌందర్యీకరణ పనులకు రూ.76 కోట్లు వెచ్చిస్తున్నామని వెల్లడించారు.“ప్రతి ఒక్కరి సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుంటూ, రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం. శృంగేరి పీఠం, పట్టణ ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు, పరిరక్షణ సమితి సభ్యుల అభిప్రాయాలను అందుకుంటున్నాం,” అని ఆది వివరించారు.

### శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మహోత్సవంలో

## పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం, జగిత్యాల జిల్లా, కథలాపూర్ మండల కేంద్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆదికి ఆలయ అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో ఆది స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు..అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సత్కరించారు.

## జ్యోతిరావు పూలే విగ్రహానికి స్థలం పరుశీలన



సిరిసిల్ల,(ప్రశ్న న్యూస్) సిరిసిల్ల పట్టణంలోని గ్రంథాలయం ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వం విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్‌లు ఆదివారం స్థల పరిశీలన చేశారు. విగ్రహ నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తిస్తూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించారు. ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా విగ్రహాన్ని నిర్మించనున్నట్టు వారు తెలిపారు.

## సిరిసిల్ల రైతు బజార్‌ను సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



సిరిసిల్ల,(ప్రశ్న న్యూస్) సిరిసిల్ల పట్టణంలోని రైతు బజార్‌ను ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సందర్శించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



ఝా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులతో శాసనసభ్యులు ఆది వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు, ధరల స్థిరత్వం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం బజార్‌లో విక్రయిస్తున్న పండ్లు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు.

### సిరిసిల్లలో క్రికెట్ స్టేడియం కోసం

# స్థల పరిశీలన

**- క్రీడాకారులతో మమేకమైన ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**





సిరిసిల్ల, (ప్రశ్న న్యూస్) సిరిసిల్ల జిల్లా కేంద్రంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది క్రీడాకారులతో మాట్లాడి, వారి అవసరాలు, సూచనలపై స్పందించారు. స్థల పరిశీలన అనంతరం కాసేపు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా క్రికెట్ బ్యాట్ పట్టి స్థానిక యువతతో కలిసి క్రికెట్ ఆడుతూ ఉత్సాహాన్నిచ్చారు. క్రీడలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, త్వరలోనే అన్ని మౌలిక వసతులతో కూడిన క్రికెట్ స్టేడియం నిర్మాణం ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూప, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కౌంట్ డౌన్ షురూ..
# 40 రోజుల్లో 'కన్నప్ప'.. కొత్త పోస్టర్ రిలీజ్



టాలీవుడ్ డైనమిక్ స్టార్ మంచు విష్ణు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న చిత్రం 'కన్నప్ప' ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రమోషన్ కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. ఇదివరకే విడుదలైన పోస్టర్లు, టీజర్‌లు, పాటలు సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పాయి. తాజాగా, మేకర్స్ ఈ చిత్రం నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో శివుడి పాత్ర పోషిస్తున్న బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ అద్భుతమైన లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. "జూన్ 27న 'కన్నప్ప' మీ ముందుకు వస్తోంది. ఇంకా కేవలం 40 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి" అంటూ మంచు విష్ణు ఈ పోస్టర్‌ను తన 'ఎక్స్' ఖాతాలో అభిమానులతో పంచుకున్నారు. బాలీవుడ్ దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ భారీ బడ్జెట్ చిత్రంలో రెబల్ స్టార్ ప్రభాస్ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. అంతేకాకుండా, మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ తారాగణం ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కన్నప్ప' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఇదేం నడుమురా బాబు..ఇంత ఉంది..!



టెలివిజన్ షోల ద్వారా పాపులారిటీ సంపాదించిన వారి లిస్ట్ చాలానే ఉంది. అలాంటి వారిలో యాంకర్ విష్ణు ప్రియ కూడా ఒకరు. యాంకర్‌గా అతి తక్కువ కాలంలోనే విష్ణు ప్రియ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా "పోవే పోరా' షోతో అమ్మడు మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత ఈ భామ పలు షోలతో పాటు కొన్ని వెబ్ సిరీస్‌ల్లో నటించి మెప్పించింది. హీరోయిన్స్ మాదిరిగానే బోల్డ్ కామెంట్స్ చేయడంలో అమ్మడు దిట్ట. ఆ మధ్య సీనియర్ హీరో జేడీ చక్రవర్తిని పిచ్చిగా ప్రేమిస్తున్నానని చెప్పి విష్ణుప్రియ అందరికి షాకిచ్చింది.తన ప్రేమ పెళ్లిగా మారితే బాగుంటుందని నేనైతే ఆయనకు చెప్పానని విష్ణుప్రియ ఓ మీడియా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపింది.ఆయన నిర్ణయం కోసం వెయిటింగ్ చేస్తోన్న అని వెల్లడించింది. ఒప్పుకుంటే వాళ్ల ఇంటికి కోడలిగా వెళ్లడానికి నేను సిద్ధమేనని ఆమె కామెంట్స్ చేశారు.అయితే విష్ణుప్రియ ప్రపోజల్‌ను జేడీ చక్రవర్తి లైట్ తీసుకోవడంతో.. ఆమెది వన్ సైడ్ లవ్‌గా మారిపోయింది. అందరూ చూస్తుండగానే స్టేజ్‌పై అతన్ని హగ్ చేసుకున్న సమంత "అందరూ చూస్తుండగానే స్టేజ్‌పై అతన్ని హగ్ చేసుకున్న సమంత" ఇక బిగ్‌బాస్‌లో కూడా అమ్మడు సందడి చేసింది. విష్ణుప్రియ విన్నర్ అవుతుందని అంతా భావించారు. కానీ ఆట కన్నా పృథ్వీతో గడపటానికే ఎక్కువ సమయం కేటాయించింది.తన ఆటతో కన్నా ఎఫైర్లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోన్నట్టు స్పష్టంగా కనిపించింది. విష్ణు ప్రియ తీరుపై అభిమానులు సైతం అసహనం వ్యక్తం చేశారు. ఇక విష్ణుప్రియ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ అప్‌డేట్స్‌తో పాటు, వ్యక్తిగత విషయాలను కూడా అభిమానుల కోసం షేర్ చేస్తుంటుంది. తాజాగా తన ఫొటో షూట్‌ను తన సోషల్ మీడియాలో షేర్ చేసింది అమ్మడు. విష్ణుప్రియ మరోసారి తన అందంతో మురిపించింది. గ్లామర్ ఎక్కువగా ప్రదర్శిస్తూ విష్ణు ప్రియా బోల్డ్‌గా ఇచ్చిన లేటెస్ట్ ఫోజులు వైరల్ అవుతున్నాయి. కుర్రాళ్ల మతిపోయేలా అందాలు ఆరబోసిందామె.ఎద అందాలతో పాటు తన నడుములోని మడతలను చూపిస్తూ కుర్ర కారుకు నిద్రలేకుండా చేసింది ఈ హాట్ బ్యూటీ. ఇంత అందం చూసిన తర్వాతైనా ఆమెకు సినిమాల్లో అవకాశాలు ఇవ్వాలంటూ..అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. మరికొంతమంది అవకాశాలు కోసం ఇలా చేయాలా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం విష్ణుప్రియ క్లీవేజ్ షో ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# అంత అందంగా ఉండే పాయల్ రాజ్‌పుత్ వింత సమస్యతో బాధపడుతుందా?



ఇండస్ట్రీలో హీరోయిన్స్ గా సక్సెస్ అవ్వడం అంత ఆషా మాషీ కాదు. అయితే కొందరు మాత్రం ఓవర్‌నైట్ స్టార్స్‌గా మారుతున్నారు. ఒకే ఒక్క సినిమాతో స్టార్ స్టేటస్ పొందుతున్నారు. అలాంటి వారిలో పాయల్ రాజ్‌పుత్ ఒకరు. ఈ అమ్మడు ఆర్‌ఎక్స్ 100 చిత్రంతో మంచి హిట్ అందుకుంది. ఇందులో నెగెటివ్ పాత్ర పోషించి అందరి మన్ననలు పొందింది. పాయల్ నటించిన తొలి చిత్రం హిట్ అందుకున్నప్పటికీ ఆ తర్వాత అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. అయితే హిట్స్ ఫ్లాప్స్ అనే సంబంధం లేకుండా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తుంది. ఈ మధ్య మంగళవారం అనే సినిమాతో మరో మంచి హిట్ తన ఖాతాలో వేసుకుంది.పాయల సోషల్ మీడియాలోను చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తనకు సంబంధించిన పర్సనల్, ప్రొఫెషనల్ విషయాలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా కంటి సమస్యతో బాధపడుతున్నట్టుగా చెప్పుకొచ్చింది. తన కంటికి ఏమీ కూడా సరిగ్గా కనిపించడం లేదట. అలా హెల్త్ బాగా లేకపోయినా కూడా ఇచ్చిన కమిట్మెంట్ కోసం ఓపెనింగ్ ఈవెంట్ కోసం వెళ్లిందట. తన కంటికి మాత్రం అన్నీ రెండు రెండుగా కనిపిస్తున్నాయట. అక్కడ ఎలా మేనేజ్ చేస్తానో. ఈ కళ్ల అద్దాలతో అయితే కవర్ చేశాను అంటూ పాయల్ చెప్పుకచ్చింది. ఈ అమ్మడికి ఏ సమస్య వచ్చిందో తెలియక అభిమానులు కూడా కంగారు పడుతున్నారు.ఇక పాయల్ ప్రస్తుతం సరైన అవకాశం, సక్సెస్ కోసం చూస్తోంది. ఆర్‌ఎక్స్ 100 తరువాత అవకాశాలు బాగానే వచ్చిన కూడా అవన్నీ సక్సెస్ కాలేకపోయాయి. . చివరకు మంగళవారం అంటూ మళ్లీ అజయ్ భూపతి వల్లే హిట్టు దొరికింది. అలా చాలా ఏళ్లకు మళ్లీ మంగళవారం అంటూ హిట్టు కొట్టినా పాయల్ కి అవకాశాలు కరువయ్యాయి. ఈ ముద్దుగుమ్మ తెలుగులో మొత్తం 12 సినిమాల్లో నటిస్తే కేవలం రెండు మాత్రమే హిట్టయ్యాయి. యంగ్ హీరో కార్తికేయ సరసన ఆర్‌ఎక్స్ 100 మూవీ ,మంగళవారం సినిమా చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. ఈ భామ తెలుగుతోపాటు కన్నడ, పంజాబీలో పలు చిత్రాల్లో నటించింది. కానీ అక్కడ సైతం నిరాశే ఎదురైంది. ఇక చేసేదేమి లేక అందాల ఆరబోతతో కుర్రకారును కవ్విస్తూ ఉంటుంది పాయల్ రాజ్ పుత్.



# హీరోయిన్ ఫారియా అరెస్ట్
## - మర్డర్ కేసు నమోదు

బంగ్లాదేశ్ కు చెందిన ప్రముఖ నటి నుస్రత్ ఫారియా అరెస్ట్ అయ్యారు. ఢాకా పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ సాయంత్రం థాయ్ లాండ్ వెళ్తోండగా ఢాకా షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేశారు. హత్యాయత్నంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నుస్రత్ ఫారియా.. బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి, షేక్ ముజీబుర్ రెహ్మాన్, షేక్ హసీనా జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కించిన ముజీబ్: ది మేకింగ్ ఆఫ్ ఎ నేషన్లో నటించారు. షేక్ హసీనా పాత్రను పోషించారు. భారత్ కు చెందిన ప్రముఖ దర్శకుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత శ్యామ్ బెనెగల్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. "బంగ్లాదేశ్ కు చావుదెబ్బ కొట్టిన కేంద్ర ప్రభుత్వం.. " జూలై 2024లో అప్పటి షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెలరేగిన నిరసనల ప్రదర్శనలు, ఆందోళనల సందర్భంగా నుస్రత్ ఫారియా.. ఆందోళనకారుల హత్యకు కుట్ర పన్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందులో ఆమె ప్రమేయం ఉన్నట్లు సాక్ష్యాధారాలను పోలీసులు సేకరించారు. ఈ ఉదయమే ఆమెకు అరెస్ట్ వారెంట్ కూడా జారీ చేశారు. లుక్ అవుట్ నోటీసు ఇచ్చారు.ఓ మూవీ షూటింగ్ కోసం థాయ్ లాండ్ కు బయలుదేరి వెళ్లడానికి ఢాకా ఎయిర్ పోర్ట్ కు చేరుకోగా.. పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఎయిర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. పలు సెక్షన్లు నమోదు చేశారు. అరెస్ట్ విషయాన్ని బడ్డా జోన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ షఫీకుల్ ఇస్లాం ధృవీకరించారు. 2024 నాటి అల్లర్ల సందర్భంగా హత్యకు కుట్ర పన్నినట్లు నుస్రత్ ఫారియాకు వ్యతిరేకంగా సాక్ష్యాధారాలను సేకరించినట్లు తెలిపారు. అరెస్టు తర్వాత ఢాకాలోని వటారా పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ కేసును ఢాకా మెట్రోపాలిటన్ పోలీస్ డిటెక్టివ్ బ్రాంచ్ కార్యాలయానికి బదిలీ చేసినట్లు చెప్పారు.

## వరల్డ్‌వైడ్‌గా విజయ్ సేతుపతి ఏస్..
# తెలుగులో రిలీజ్ చేస్తుందెవరో తెలుసా..?



పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి. మక్కళ్ సెల్వన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం ఏస్ ఈ చిత్రానికి 'ఒరు నల్ల నాల్ పాత్తు సొల్రెన్' ఫేం ఆరుముగకుమార్ దర్శకత్వం వహించాడు. రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటించగా.. యోగి బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు.ఏస్ మే 23, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. కాగా ఈ చిత్రాన్ని తెలుగులో ఎస్‌పీ సినిమాస్ విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలియజేశారు. రొమాంటిక్ క్రైం కామెడీ నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీతో రుక్మిణి వసంత్ కోలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది.దివ్య పిళ్లై, బబ్లూ పృధ్వీరాజ్, బిఎస్. అవినాష్, ముత్తు కుమార్, రాజ్ కుమార్, డెనెస్ కుమార్, ఆల్విన్ మార్టిన్, ప్రిస్సిల్లా నాయర్, జాస్పర్ సుపయ్య, కార్తీక్ జై, నాగులన్, జహ్రినారిస్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని 7Cs ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ నిర్మిస్తుంది.

## ఒక్క కిలో కాడ్త లేకుండా రైతుల వద్ద నుంచి
# వరి ధాన్యం సేకరించాం

**- ఎమ్మెల్యే భూపతి రెడ్డి**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల సొసైటీ భవనం లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతుల వద్ద నుంచి ఇప్పటివరకు ఎనిమిది లక్షల 8 టన్నుల వరి ధాన్యం జిల్లాలో తీసుకోవడం జరిగింది. ఇంకా అధికారుల అంచనా ప్రకారం లక్ష మెట్రిక్ టన్నుల వరీ ధాన్యం ఉందని తెలుస్తుంది. మన దగ్గర 90%వరి కొనుగోలు అయిపోయింది. రెండు పంటలకు రెండు కోట్ల 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మన రాష్ట్రంలో రైతులు పండించారు.మన నిజాంబాద్ లో 9లక్షల మెట్రిక్ టన్నుల పంట పండించి రికార్డు సృష్టించింది.గతంలో వరి వేస్తే ఉరి అని కేసీఆర్ అన్నాడు కష్టపడి వరి పంట పండించిన రైతులకు ఒక క్వింటాల్కు పది కిలోల కడత కట్ చేస్తూ వారు తీసుకున్న వారి ధాన్యానికి సరైన టైంలో డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందుల పాలు చేశారు ఇప్పుడు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం కడతా లేకుండా మేము కొంటున్నామని ఆయన అన్నారు.ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు ఎవ్వరికి కూడా ఒక రూపాయి డబ్బు ఇవ్వనవసరం లేదు ఒకవేళ ఎవరైనా తీసుకున్నట్టు అడిగినట్టు తెలిస్తే మాకు నేరుగా నాకే ఫోన్ చేయండి అని ఆయన అన్నారు.ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.ఇది చూసిన ప్రతీపక్ష పార్టీలు 10 సంవత్సరాలు పాలించి పేదలకు ఏమి ఇవ్వకుండా ఓడి ప్రతిపక్షంలో ఇప్పుడు మేము అధిష్టామిదిస్తామని ప్రజల వద్దకు పోతున్నారు కాంగ్రెస్ అభివృద్ధి పథకాలను అమలుపరుస్తున్న తీరును కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ తట్టుకోకుండా ఏదోరకంగా గొడవలు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, మునిపల్లి సాయి రెడ్డి, సొసైటీ చైర్మన్ లు చిన్నారెడ్డి, జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంత్యాయ నాయక్, జెసిబి సీను, యువజన నాయకులు హరీష్, తదితరులు పాల్గొన్నారు

## ఇల్లు నిర్మించే కూలీకి
# ఇల్లు లేక ధర్మశాలలో ఆశ్రయం

**- మృతుని కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లు కేటాయించాలి**

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శుభాష్ నగర్‌కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు వెంగల నవీన్ (వయస్సు సుమారు 38) అనారోగ్యం కారణంగా శనివారం కన్నుమూశారు. గత నెలలో పని సమయంలో పై నుంచి పడిపోవడంతో ఆయన కాలికి తీవ్ర గాయమైంది. ఆ గాయం కారణంగా ఆరోగ్యం క్షీణించి, శనివారం మరణించినట్టు తెలిసింది.మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సొంత ఇల్లు లేకపోవడంతో ఇంటి యజమానులు వెళ్లగొట్టారు. ఈ నేపథ్యంలో నెహ్రూనగర్‌లోని అంబాబాయ్ గుడి వద్ద గల ధర్మశాలలో తలదాచుకుంటున్నారు.ఈ ఘటనపై స్పందించిన ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ "ఎన్నో ఇళ్ళు నిర్మించే భవన కార్మికుడు తాను నివసించేందుకు ఇల్లు లేక ధర్మశాలలో జీవించాల్సిన దుస్థితిలో ఉన్నాడు. గతంలో వీరు ఇల్లు కోసం దరఖాస్తు చేసినప్పటికీ,లబ్ధిదారుల లిస్టు లో పేరు వచ్చినా ఇల్లు ఇప్పటి వరకూ అందలేదు," అని పేర్కొన్నారు. గత పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కలిగిన వారికి, స్థలాలు ఉన్నవారికి, సంపన్నులకు ఇళ్ళు ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పేదలను విస్మరించిందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్పందించి మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించడంతో పాటు ఇల్లు కేటాయించాలని కోరారు. దాతలు ముందుకు వచ్చి మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, నాయకులు చేరాల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంవైఫ్ వార్షిక సభలకు
## ఇండియా మిషన్ యువత తరలి రావాలి



మంథని( ప్రశ్న న్యూస్) ఐయంవైఫ్ వార్షిక సభలకు ఇండియా మిషన్ యువత తరలిరావాలని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు . ఆదివారం మంథని సీయోను ప్రార్ధన మందిరములో 58వ ఐ.యం.వై.ఎఫ్ వార్షిక సభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుండి 28 వరకు మూడు రోజులపాటు మంచిర్యాలలోని హెవెన్ ఆఫ్ హోప్ హైస్కూల్లో ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా పరిధిలోని 11 ఫీల్డ్ ల నుండి యవనస్తులు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 1930 వ సంవత్సరములో ప్రారంభమైన ఇండియా మిషన్ సంస్థ యొక్క యుత్ విభాగం ఐ.యం.వై.ఎఫ్ యొక్క వార్షిక సభలకు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మిషన్ పెద్దలు ఆర్ రవీందర్ నాథ్, ఐ.యం.వై.ఫ్ జనరల్ సెక్రటరీ జాస్పర్ హెరాల్డ్, స్థానిక పాస్టర్ దూడ మహేష్, ఐ.యం.వై.ఫ్ కమిటీ సభ్యులు కే.ప్రసాద్, అంకరి వినయ్ కుమార్, చింతకుంట్ల అభినందన్, ఉదయ్, అంబటి నరేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ డ్రైనేజ్ నిర్మించారు మట్టి పోయడం మరిచారు

**- డ్రైనేజీ పనుల్లో నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల పెత్తనం..- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**

మంథని( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలో పై నా పటారం లోన లొటారం అన్న తరహాలో ఉంది మంథని పట్టణం చైతన్యపురి కాలనీలోనీ సైడ్ డ్రైనేజీల నిర్మాణం పైకి సిమెంట్ తో అందంగా కనిపిస్తున్న నాణ్యతలో మాత్రం డొల్లతనం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి లక్షల రూపాయలు వెచ్చించి డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి నాసిరకం పనులతో నిధులు రాళ్లలో పోస్తున్నారు ప్రభుత్వ పనులు నిర్వహిస్తున్నప్పుడు అధికారుల పర్యవేక్షణ కరువడంతో కాంట్రాక్టర్ అతని కింద పనిచేసే వారిదే రాజ్యమైంది. చేసిన పనులకు క్యూరింగ్ లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు మంథని పట్టణంలో గత కొద్ది రోజులు గా జరిగే అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మించే సైడ్ డ్రైనేజ్ , ఇతర నిర్మాణాలు పర్యవేక్షణ చేయడంలో మున్సిపల్ అధికారులు కానీ ఇంజనీర్ అధికారులు గానీ పర్యవేక్షించి పరిరక్షించడంలో విఫలమవుతున్నారు కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరించిన అడిగే వారు లేరని డ్రైనేజీలు నిర్మించి ఇరు పక్కల మట్టినీ పోయాక పోవడం వలన డ్రైనేజీలు దాటి ఇళ్లలోకి వెళ్లడం ఇబ్బందికరంగా మారిందని డ్రైనేజీల కొరకు గుంతలు తీసిన మట్టిని కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా రోడ్ల నిర్మాణంలో మరియు ఇతర ప్రైవేటు వ్యక్తులకు మట్టిని అమ్ముకునీ సొమ్ము చేసుకున్నారని తిరిగి డ్రైనేజీలకు ఇరుపక్కల మట్టిని పోయడం లేదని సైడ్ మట్టి పోయకపోవడం వలన డ్రైనేజీ నీరు బయటకు వచ్చి చెడు వాసన వస్తుందని ఇలాంటి నాసిరకం నిర్మాణంతో నిధులు వృధా అవుతున్నయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పనుల్లో పురోగతి మాట అటుంచితే నాణ్యత విషయంలోనూ కాంట్రాక్టర్లు కక్కుర్తి పడుతున్నారు మంథని పట్టణంలో కాంట్రాక్టర్ల కక్కుర్తి అధికారుల అవినీతికి చిహ్నంగా నిలుస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి డ్రైనేజ్,రోడ్డు పనుల్లో నిబంధనలు పాటించడం లేదు. అయితే ఈ పనుల్లో వాడే కంకర, ఇసుక, సిమెంటు నాణ్యత లేకపోవడంతో పిండిగా ఉండే కంకర వాడుతున్నట్లు తెలుస్తుంది కంకర వేసి రోలింగ్ చేసే క్రమంలో వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయడం లేదు దీనివల్ల బరువైన వాహనాలు ఈ డ్రైనేజీలపై వెళ్లడంతో దెబ్బతింటున్నాయి ప్రస్తుతం మంథని మున్సిపాలిటీలో నాసిరకం పనులతో నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది డ్రైనేజీలకు ఇరువైపులా మట్టిని పూడ్చలేదని ఇట్టి విషయాన్ని మున్సిపాలిటీ ఏఈ కి పలుమార్లు తెలియజేసిన స్పందన కరువైందని ఈ విధంగా నాసిరకంగా డ్రైనేజీలు నిర్మించే ఇది వరకు నిర్మించిన డ్రైనేజీలకు ఇరువైపుల మట్టిని ఫిల్లింగ్ చేయని మంథని మున్సిపాలిటీ పరిధిలో నాణ్యత లేని నాసిరకం డ్రైనేజీలు నిర్మించే కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు




# మంత్రి దంపతులపై ఎస్సీ, ఎస్టీ ,అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు డిమాండ్ చేశారు.

- అట్టడుగు వర్గాలను అవమానించడం వాళ్లకు ఆనవాయితీనే...
- మంథనిలో రాజ్యాంగానికి...ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తుండ్లు.
- ఎంపీ వంశీకృష్ణను అవమానించిన దుద్దిళ్ల దంపతులు.
- మంథని ఎమ్మెల్యే వ్యవహారంపై రాహుల్‌గాంధీ జవాబు చెప్పాలే
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి
- చర్యలు తీసుకోకపోతే ఏఐసీసీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తా
- ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజాస్వామ్య పోరాటం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణాల్లోని పేదలను అవమానించడం ఆ కుటుంబానికి ఆనవాయితీగా వస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా ధ్వసమెత్తారు. ఆదివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథనిలో రాజ్యాంగాన్ని అవమానపర్చడం అలవాటుగా మారిందన్నారు. అన్ని కులాలకు గౌరవం దక్కాలంటే రిజర్వేషన్ ఉండాలని 78ఏండ్ల క్రితమే డాక్టర్ బీఆర్ అంబ్బేర్ రాజ్యాంగం అందించారని, అయితే 78ఏండ్ల తర్వాత ఆ రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానపర్చుతోందన్నారు. దేశంలో అత్యున్నత స్థానమైన పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశకృష్ణను దుద్దిళ్ల దంపతులు అవమానపర్చారని ఆయన అన్నారు. మంథని ఎమ్మెల్యే, ఆయన సతీమణి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌లు ఎంపీని అగౌరపర్చేలా వ్యవహరించారన్నారు. దేవాదాయ శాఖ నుంచి సరస్వతీ పుష్కరాల సందర్భంగా పలు పత్రికలు ఇచ్చిన అడ్వటైజ్‌మెంట్‌లో ఎంపీ పేరు, ఫోటో లేకపోవడం ఆయనను అవమానించడమేనన్నారు. ఇది ప్రజాస్వామ్యనికి విరుద్దమని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంపీ ఏ పార్టీ అయినా తనకు సంబందం లేదని, తనకు రాజ్యాంగమే ముఖ్యమన్నారు. నియోజకవర్గంలో రాజ్యాంగం, ఓటు విలువ తెలియక ఒక్క కుటుంబ కబంధ హస్తాల్లోమగ్గిపోతున్నారని, అలాంటి పరిస్థితిల్లో బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు నిజమైన వెలుగులు రావన్నారు. ఏ పార్టీ అయినా వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్ సభ్యుడి వరకు ఖచ్చితంగా ప్రతి ప్రభుత్వ కార్యక్రమాల్లో వారి పేర్లు ఉండాలని, వారు ఖచ్చితంగా గౌరవించబడాలని ఆయన అన్నారు. ఎవరో తనకు ఇష్టం లేదంటే ఉపేక్షించడానికి రాజ్యాంగం ఒప్పుకోదన్నారు. అయితే సంవిదాన్ బచావ్ అంటూ రాహుల్ గాంధీ రాజ్యాంగం బుక్కు పట్టుకుని దేశమంతా తిరుగుతున్నాడని, అయితే మంథనిలో ప్రజల ఓట్లతో గెలిచిన వ్యక్తి రాజ్యాంగాన్ని అవమాన పర్చుతున్నాడని, దీనికి రాహుల్ గాంధీ, ప్రభుత్వం జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సరస్వతీ పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన కటౌట్లలో అమ్మవారి ఫోటోలను కాళ్ల కింద పెట్టుకున్న వాళ్లు ఎంపీ పేరు, ఫోటో ఎందుకు పెట్టలేదన్నారు. ఎంపీని అగౌరవపర్చుతూ రాజ్యాంగాన్ని అవమానపర్చిన వారిపై రాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్, సెక్రటరీ, అసెంబ్లీ సెక్రటరీలకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక్క పార్లమెంట్ సభ్యుడికి అవమానం జరిగితే పార్లమెంట్ మొత్తం అవమానించబడినట్లేననే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. దేవాదాయ శాఖ నుంచి పత్రికలకు యాడ్ ఇచ్చి ఎంపీని అవమానించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విధుల నుంచి తొలగించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ, ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే డిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఒక రాజకీయ కుటుంబం నుంచి వచ్చాడని, అలాంటి యువకుడిని గౌరవించాలే కానీ అగౌరవపర్చవద్దన్నారు. మంథనిలో ప్రజాస్వామ్యాన్ని అవమానపర్చుతున్న నేపద్యంలో ప్రజాస్వామ్య పోరాటానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన స్పష్టం చేశారు.

## రాజన్న సేవలో...
## శ్రీశ్రీ మహానాథ్ మహేంద్ర దాస్ జీ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలసి అయోధ్యలోని లవకుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్యక్షులు శ్రీశ్రీ మహానాథ్ మహేంద్ర దాస్ జీ ఆదివారం శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు,వేద పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.వారి వెంట ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్, గిరిబాబు,తదితర ఆలయ సిబ్బంది ఉన్నారు.

## భూసారం పెంచే పచ్చి రొట్ట ఎరువు రైతులకు లాభం



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల సొసైటీ ఆధ్వర్యంలో పచ్చిరొట్ట ఎరువునిచ్చే జిలుగు విత్తనాల పంపిణీ ధర్పల్లి మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో పచ్చి రొట్ట జిలుగ విత్తనాలను మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పచ్చిరొట్ట ఎరువునిచ్చే జీలుగ విత్తనాలు యాభై శాతం సబ్సిడీతో రైతులకు అందించడం జరుగుతుందని అన్నారు. ముప్పై కేజీల బస్తా యాభై శాతం సబ్సిడీ తో బస్తా ధర 2137.50 ఉంటుందని ఒక బస్తా మూడు ఎకరాల కు వస్తుందని జీలుగు వేసిన 30 రోజుల నుండి 40 రోజుల మధ్య కలియ దున్నడం వలన సేంద్రియ ఎరువుగా మారి భూమి సారవంతమైతుందని నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గిస్తుందని అన్నారు.అందువలన రైతులు జీలుగా విత్తనాలను వాడడం వలన సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుందని డిఏపి, యూరియా, బీస్ బీస్ కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని తగ్గించి ఆరోగ్యవంతమైన పంటలను పండించలని కాబట్టి రైతులందరూ జీలుగ విత్తనాలను ఉపయోగించాలని రైతులకు సూచించారు.

## వేములవాడ మున్నూరు కాపు
# సంఘానికి కొత్త నాయకత్వం

**- అధ్యక్షులుగా : బాలయ్య**

**- ! ప్రధాన కార్యదర్శిగా బీ మహేష్...!!**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా కోయినేని బాలయ్యను, ప్రధాన కార్యదర్శిగా సోమినేని మహేష్‌ను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుగగా, ఎలక్షన్ కమిటీగా చిలుక రమేష్, రామతీర్థపు రాజు వ్యవహరించారు. అధ్యక్షులుగా ఎన్నికైన బాలయ్యను సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం, ఎన్నికల కమిటీ సభ్యులు వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలయ్య, "1977లో స్థాపించబడిన మున్నూరు కాపు సంఘం రోజు రోజుకు అభివృద్ధి చెందుతూ, వేములవాడ నియోజకవర్గంలో అతి పెద్ద సంఘంగా నిలిచింది," అని పేర్కొన్నారు.

అతను వెల్లడించిన సమాచారం ప్రకారం, గెస్ట్ హౌస్ పక్కన నిర్మిస్తున్న కాపు కళ్యాణ మండపం నిర్మాణం ఇప్పటికే 60 శాతం పూర్తయ్యిందని, మిగిలిన 40



శాతం పనులను త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌లు పూర్ణ సహకారం అందించారని ఆయన గుర్తు చేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్ మాట్లాడుతూ,

"త్వరలోనే కార్యవర్గ విస్తరణ చేపట్టి, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతాం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నామాల పోచెట్టి, రైకనపాట క్రాంతికుమార్, బింగి శ్రీనివాస్, గోపు బాలరాజు, వరాల దేవయ్య, నామాల లక్ష్మీరాజాం తదితరులు పాల్గొన్నారు. మరోక గొప్ప సంఘ ఘట్టానికి నాంది పలికిన ఈ కార్యక్రమం, సభ్యుల ఉత్సాహంతో విజయవంతమైంది.

# పాలన మరిచిన డిప్యూటీ కమిషనర్ జగన్

## కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ రూటే సపరేటు 'రేటు'

- సెలవులో డిప్యూటీ సిటి ప్లానర్ - సైట్ విజిలతో బీజీగా సెక్షన్ ఆఫీసర్
- సిబ్బందిదే ఇష్టారాజ్యం, పట్టించుకునే నాధుడే లేక పాయె
- అక్రమనిర్మాణాలకు నోటీసులతో సరిపెడుతున్న వైనం
- నోటీసులు సరే... చర్యలేవి.? అంటున్న జనం
- డ్యూటీ చేయడం మరచి లంచాలకు అలవాటు పడ్డ అధికారులు, సిబ్బంది
- ఫిర్యాదులు చేసిన, పత్రికల్లో కథనాలు వచ్చిన డోంట్ కేర్ అంటున్న డిసి, అధికారులు








**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ లో విధులు నిర్వహించే అధికారుల రూటే సపరేటుగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. డిప్యూటీ కమిషనర్ బాధ్యతారాహిత్యం అధికారుల సిబ్బంది అవినీతి రాజ్యం అన్నట్లుగా మారింది సర్కిల్ పనితీరు. లంచాలు ఇస్తే చకచకా పనిచేస్తారు లేకపోతే మీరు కాళ్లు అరిగే వరకు తిరగాల్సిందే ఫిర్యాదులు వచ్చిన, పత్రికల్లో కథనాలు వచ్చిన జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ పట్టించుకునే చర్యలు తీసుకునే దమ్ము ధైర్యం లేకపోవడంతో ఇక వీళ్ళు చేసిందే రాజ్యమునట్లుగా మారింది పరిస్థితి అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తూ అందినకాడికి దండుకుంటున్నారనే విమర్శలు జోరుగానే వినిపిస్తున్నాయి. ఇందుకు గత కొంత కాలంగా టౌన్ ప్లానింగ్ విభాగం డిప్యూటీ సిటీప్లానర్ కృష్ణ మోహన్ సెలవుపై వెళ్లాగా , టీపీఎస్ సైట్ల విజిట్ పేరుతో బీజీగా మారడం, ప్లానింగ్ విభాగంలో అధికారులు అందుబాటులో లేక పలు ఫిర్యాదులపై వచ్చే ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. డిప్యూటీ కమిషనర్ జగన్ దృష్టికి తీసుకువెళ్లిన ఏ ఒక్కరోజు సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడి అధికారులు లేకపోవటంతో సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. పద్మశాలిటౌన్ షిప్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు వెలుస్తున్నా అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాలంటూ అదనపు అంతస్తుల నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి అధికారుల పుణ్యమా అని నిర్మాణాలు పూర్తిచేసుకుంటున్నారంటే అధికారుల అండ ఏ మేరకు ఉందో ఇట్టే అవిగతమైతోంది. అధికారులు, సిబ్బంది ఇక్కడి కాలనీలో వెలుస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కాలనీల్లో మచ్చుకైనా నిబంధనలు పాటించే నిర్మాణాలు కనిపించకుండా పోతున్నాయి. అక్రమ నిర్మాణాలను మున్సిపల్ సిబ్బందే పెంచిపోషిస్తూ అందినకాడికి దోచుకుంటూ ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయాన్ని తమ జేబుల్లో వేసుకుంటూ ప్రభుత్వానికి నష్టాన్ని తెస్తున్నారు. రెసిడెన్షియల్ అనుమతులతో పక్కగా కమర్షియల్ నిర్మాణాలు, అదనపు అంతస్తులు, పెంట్ హౌజ్ ల నిర్మాణాలు విచ్చల విడిగా కొనసాగుతున్నాయి. ఇక్కడి నిర్మాణాలకు సూత్రదారులు ఎవరు, అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తోన్న సిబ్బంది , నాయకుల పాత్ర ఎంత, సిబ్బంది భవనానికో రేటు వసూలు చేస్తూ అక్రమనిర్మాణదారులకు కొమ్ముకాస్తూ సోమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాగా టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రైవేటు వ్యక్తులను పెట్టి పక్కాగా పనిచేయించుకుంటూ , అందిన కాడికి దండుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. దీంతో ఫైల్ కో రేటు చొప్పున వసూళ్లు చేస్తూ దళారులు దర్జాగా రంగప్రవేశం చేస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

### నోటీసులు సరే... చర్యలేవి.? డిసీ

కాప్రా సర్కిల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ సిబ్బంది నోటీసులు జారీ చేసి తమ బాధ్యత ముగిసిందన్నట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండానే భవనాలు నిర్మిస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి బహుళ అంతస్తుల భవనాలను సైతం నిర్మిస్తున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణదారులకు చైన్ మెన్ లో పూర్తిగా సహకరిస్తూ వాళ్లకు అండగా నిలుస్తున్నారని స్థానిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో సిబ్బంది అధికారులకు ప్రతినెల మామూలుగా ఇవ్వడం వల్లనే అసలు స్పటించుకోవడంలేదని డిప్యూటీ కమిషనర్ జగన్ కు అనేక ఫిర్యాదులు వచ్చిన అసలు స్పందించకుండా ఉండడం వెనుక ప్రతినెలా తీసుకునే మామూలే కారణమా అంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణాల విషయంలో మున్సిపల్ సిబ్బంది అక్రమ నిర్మాణదారులకు అనుకూలంగా వ్యవహరించడమే కాకుండా, చట్టపరమైన చిక్కుల నుంచి ఎలా తప్పించుకోవాలో ఉచిత సలహాలు ఇస్తున్నారనే విమర్శలున్నాయి. అన్ని వ్యవహారాలు వారే చూసుకుంటున్నారనే అక్రమ నిర్మాణదారుల్లో నెలకొనడం గమనార్హం. దీనివల్ల అక్రమార్కులు ధైర్యంగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాల వ్యవహారంపై అనేక పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నప్పటికీ, డిప్యూటీ జోనల్ కమిషనర్ల నుండి సరైన స్పందన కరువైందని తెలుస్తోంది. ఉన్నతాధికారులకు ప్రతి నెల లంచాలు అందుతున్నాయా.? అందుకే ఈ విషయంపై దృష్టి సారించడం లేదనే విమర్శలున్నాయి. దీనితో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతుండగా, నిబంధనలు పాటించేవారు మాత్రం నిస్సహాయంగా చూస్తూ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

కాప్రా సర్కిల్లో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమార్కులకు సహకరిస్తున్న అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో, కాప్రా ప్రాంతం అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

# ప్రభుత్వం గోశాల నిర్వాహకులను ఆర్థికంగా ఆదుకోవాలి : విజయరామారావు




హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్) తెలంగాణలోని గోశాల నిర్వాహకుల సమావేశం లకిడికపూల్ లోని వాసవి కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ గోశాల అధ్యక్షులు గా విజయరామరాజు ని ఏకగ్రీవంగా ఎందుకున్నారు. ఈ సందర్భంగా విజయరామారావు మాట్లాడుతూ అనేక మంది గోశాల నిర్వాహకులు కోశాల నిర్వహణ బాధ్యత భారంగా మారిందని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వాలు గోశాల నిర్వహకులకు ఆర్థికంగా ఆదుకోవాలని, గోవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,గోశాల నిర్వహణ ద్వారా అనేక రకాల ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకురావాలని రసాయనాలు లేకుండా స్వచ్ఛమైన ఆవు పాలను అందరికీ అందించాలని, అమ్మ లాంటి కమ్మనైన ఆవుపాలు త్రాగి అందరు ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ మహర్షి గోశాల నిర్వాహకులు సజ్జన రమేష్ , బోధిధర్మ గోశాల నిర్వాహకులు పండిట్ శ్రీనివాస్ గురూజీ, ఈ సమావేశంలో వివిధ ప్రాంతాలలో గోశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# కోటరీ క్లోజ్ అయినట్లేనా.?

## - జగన్ కుడి, ఎడమ భుజాలకు సంకెళ్లేగా.?




**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ అధినేత వైఎస్ జగన్ చుట్టూ ఉన్న కోటరీని కూటమ ప్రభుత్వం టార్గెట్ చేసినట్లు కనపడుతుంది. జగన్ అధికారంలో ఉండగా చంద్రబాబు సామాజికవర్గానికి చెందిన వారి ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే ప్రయత్నం చేశారు. అయితే చంద్రబాబు రాజకీయ తెలిసిన వ్యక్తి. అందుకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేసినట్లు కనిపించకుండా అదే వర్గం వారిని అరెస్ట్ చేయకుండా అన్ని సామాజికవర్గాలను అరెస్ట్ చేస్తూ వారిపై కేసులు నమోదు చేస్తూ మరొకకొత్త విధానానికి కూటమి సర్కార్ శ్రీకారం చుట్టింది. దీంతో పాటు జగన్ కు కుడి, ఎడమ భుజాలుగా ఉన్నవారిని కూడా అదుపులోకి తీసుకుని కేసుల్లో ఇరికించి జైలుకు పంపితే జగన్ ఒంటరి వాడు అవుతాడన్న అంచనాలు కావచ్చు.

### ముద్ర పడకుండా..

చంద్రబాబు రాజకీయం అలాగే ఉంటుంది. ముందు నందిగం సురేశ్ జైలుకు వెళ్లారు. హత్య కేసులో ఆయన జైలు ఊచలు లెక్కపెట్టి వచ్చారు. తర్వాత పోసాని కృష్ణమురళిపై కేసు మీద కేసులు పెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక రౌండ్ వేశారు. జైల్లో కొన్నాళ్లున్న పోసాని కృష్ణమురళి ఎట్టకేలకు బెయిల్ తో బతుకు జీవుడా అని బయటపడ్డారు. ఇక వల్లభనేని వంశీ మూడు నెలల నుంచి విజయవాడ జిల్లా జైలులోనే ఉన్నారు. వంశీపై వరస కేసులు నమోదవుతున్నాయి. అంటే చంద్రబాబు ఒకే సామాజికవర్గాన్ని టార్గెట్ చేశారన్న ముద్ర మాత్రం వేసుకోలేదు. ఇప్పుడు జగన్ కోటరీలో ఒక్కొక్కరు నేరుగా జైలులోకి వెళుతున్నారు. ఇక ఇంకా అనేక మంది లైన్ లో ఉన్నారని చెబుతున్నారు.

### ఐదేళ్ల పాటు ఇబ్బంది పెట్టిన..

గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో టీడీపీని ఇబ్బందిపాలు చేసింది జగన్ తో పాటు కోటరీ కూడా ప్రధాన కారణమని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు. ఏపీ మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఏడుగురిలో దాదాపు నలుగురు జగన్ కోటరీలో ఉన్నవారే. మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ కు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డిలు కూడా జగన్ కు నాడు రైట్ హ్యాండ్ గా వ్యవహరించారు. వీరిద్దరి అనుమతి లేనిదే జగన్ క్యాంప్ కార్యాలయంలోకి మంత్రులు కూడా కాలుమోపలేని పరిస్థితి నాడు. వీరే రాజకీయ నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపికతో పాటు అభివృద్ధి పనుల మంజూరులోనూ వీరే కీలకంగా మారారు. ఇప్పుడు కూడా వీరిద్దరూ జగన్ కు సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

### క్యూలో వీరంతా..

ఇక వీరితో పాటు లైన్ లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం కూడా ఉంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులపై ఇప్పటికే అటవీ భూముల ఆక్రమణ కేసు నమోదయింది. రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి కూడా మద్యం స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్నారు. వీరితో పాటు నాడు ప్రభుత్వ సలహాదారుగా, సకల శాఖల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా క్యూలో ఉన్నారని చెబుతున్నారు. చిట్ట చివరకు జగన్ ను టార్గెట్ చేయనున్నారు. ఇలా జగన్ చుట్టూ ఉన్న కోటరీని ఇబ్బందులు పాలు చేసి వారిపై కేసులు పెట్టి జైలుకు పంపగలిగితే మాత్రం జగన్ ను ఒకరకంగా దెబ్బకొట్టినట్లవుతుందన్న భావనలోనే ఈ ప్రభుత్వం ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే అర్థమవుతుంది.

# ఎన్ని జన్మలెత్తినా తెలుగుజాతిలోనే పుట్టాలని కోరుకుంటా

- కంఠంనేని రవిశంకర్‌కు చెందిన తెలుగువన్ డిజిటల్ మీడియా వజ్రోత్సవం
- హాజరైన ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు
- కంఠంనేని రవిశంకర్ పట్టుదల, కృషి అందరికీ ఆదర్శమని వెల్లడి
- 400 ఛానళ్లతో తిరుగులేని శక్తిగా తెలుగు వన్ ఎదిగిందని కితాబు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎకానమీ సృష్టికి చిరునామాగా తెలుగుజాతి ఉంటుందని, నాలెడ్జ్ ఎకానమీ, ఆంట్రప్రెన్యూర్‌లో తెలుగుప్రజలు ముందుండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ఎన్ని జన్మలైనా తాను తెలుగుజాతిలోనే పుట్టి సేవ చేయాలని కోరుకుంటున్నాని అన్నారు. హైదరాబాద్‌లో ఆదివారం కంఠంనేని రవిశంకర్‌కు చెందిన ఓ మీడియా వజ్రోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రసంగించారు.

### రవిశంకర్ పట్టుదల ఆదర్శం

"తెలుగువన్ డిజిటల్ మీడియా ప్రయాణం 2000 సంవత్సరంలో ప్రారంభమై నేడు 400 ఛానల్స్‌తో ప్రతి దేశంలో ఉంది. రవిశంకర్ మంచి కృషి, పట్టుదలతో ఉన్నారు. నేను విజన్ రూపొందిస్తే దానికి సమానంగా ఆయన కూడా ఛానల్ అభివృద్ధిలో విజన్ రూపొందించుకుని ముందుకెళ్తున్నారు. ఒకప్పుడు ఆకాశవాణి తప్ప ఏమీ ఉండేవి కాదు. తర్వాత వార్తా పత్రికలు వచ్చాయి. తర్వాత సమాజంలోకి ఎలక్ట్రానిక్ మీడియా వచ్చింది. 2003లో అలిపిరిలో నాపై మావోయిస్టులు దాడి చేశారు. అప్పుడు ఒక్క జెమినీ మాత్రమే ఉంది కానీ ఇప్పుడు అనేకం ఉన్నాయి. రవిశంకర్ లాంటి వ్యక్తులు అనేక ఛానల్స్ తీసుకొచ్చారు. ప్రస్తుతం ఇంట్లోనే కూర్చుని ఛానల్ పెట్టుకునే ఆదాయాన్ని కూడా పొందే అవకాశం వచ్చింది. న్యూస్ పేపర్‌కు సర్క్యులేషన్, శాటిలైట్ ఛానల్‌కు టీఆర్పీ, యూట్యూబ్ ఛానల్‌కు వ్యూస్, సబ్‌స్క్రైబ్స్ ఉంటాయి. తెలుగు వన్ ఛానల్ ఇప్పటి వరకు 55 బిలియన్ వ్యూస్, 120 మిలియన్ల సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. 16 లక్షల వీడియోలను, 15 వందలకు పైగా సినిమాలు ఉన్నాయి. తిరుగులేని శక్తిగా తెలుగువన్ తయారైంది. కంఠంనేని రవిశంకర్ అమరావతి రాజధానిపైనా సినిమా కూడా తీశారు. నాడు భయపెట్టే పరిస్థితులు ఉన్నా వెనక్కి తగ్గకుండా న్యాయం, ధర్మో అమరావతికి అన్యాయం జరిగిందని చెప్పి సినిమా తీశారు. సెన్సార్ పేరుతో విడుదల కానివ్వకుండా చేస్తే యూట్యూబ్‌లో వదిలారు. 2000 మంది పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయించారు. ఆయన సేవా కార్యక్రమాల పట్ల అభినందనలు తెలుపుతున్నాను. తెలుగు వన్ స్ఫూర్తి పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలుపుతున్నాను.



### - ఈనాడు చొరవతో ఎన్టీఆర్ 30 రోజుల్లోనే మళ్లీ సీఎం

నేను అరెస్టైన సమయంలో హైదరాబాద్‌లో మీరు పోరాడిన విధానం నా జీవితంలో మర్చిపోలేను. మనం మంచిపని చేస్తే ప్రజలు మర్చిపోతారు అని అంటుంటారు కానీ ఏ విధంగా ప్రజలు స్పందిస్తారనేది అరెస్టు సమయంలో చూశాను. ఆగస్టు సంక్షోభం వచ్చినప్పుడు ఎన్టీఆర్‌కు మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్నా సీఎం పదవి నుంచి దించేశారు. ఆ సమయంలో ఈనాడు దినపత్రిక చూపిన చొరవతో 30 రోజుల్లోనే తిరిగి ఎన్టీఆర్ మళ్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. పేదరికాన్ని నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. పీ4 ద్వారా అత్యున్నత స్థాయిలో ఉన్నవారు కింద స్థాయిలో ఉన్నవారిని దత్తత తీసుకుంటే మనతో సమానంగా పైకి వస్తారు. ఎన్టీఆర్ కూడా సాధారణ కుటుంబంలో పుట్టి అచెంచలమైన ఆత్మవిశ్వాసంతో పైకొచ్చారు. మళ్లీ ఎన్టీఆర్ లాంటి వ్యక్తులు రారు..ఆయనతో పోల్చుకోవాలంటే మళ్లీ ఆయనే జన్మించాలి.

### అగ్రభాగాన తెలుగువారే ఉంటారు

1995-96లో తెలుగు ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ మాత్రమే ఉండేవి. మన తెలుగువారి భవిష్యత్ మారే పరిస్థితి రావాలంటే ఐటీని అందిపుచ్చుకోవాలని నిర్ణయించుకున్నాను. ఐటీని ప్రమోట్ చేయాలనే హైటెక్ సిటీ నిర్మించా. మన వారికి పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించాం. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా ఇండియన్స్ ఉంటారు, అందులో అగ్రభాగాన తెలుగువారు ఉన్నారు. హైటెక్ సిటీ నిర్మిస్తుంటే అందరూ నవ్వారు కానీ తర్వాత దాని ఫలాలు అందుతున్నాయి. ప్రస్తుత సమయంలో కష్టపడాల్సిన అవసరం లేదు స్మార్ట్‌గా చేయాలి. నాలెడ్జ్ ఎకానమీలో హిస్టారికల్ సమాచారం ఉంది. ఏ రంగం తీసుకున్నా ఇప్పుడు ఏఐ వచ్చింది. రియల్ టైంలో డేటా సేకరించే అవకాశం వచ్చింది. నాడు హైటెక్ సిటీ, ఐటీ గురించి మాట్లాడాను ఇప్పుడు ఏఐతో క్వాంటమ్ వ్యాలీ అని చెప్తున్నాను. 2047 నాటికి ప్రపంచలో ఇండియన్స్ ముందుంటే అందులో తెలుగువారు అగ్రభాగాన ఉండాలనేది నా నా ఆశయం ఇది సాధ్యమవుతుంది. భారతీయులతో పోటీ పడేవారు ప్రపంచంలో ఎక్కడా లేరు.

### అమరావతి నిర్మించే అదృష్టం దక్కింది

క్రియేట్ ఎకానమీలో రెండు సిటీలు రూపొందిస్తున్నారు..ఒకటి ముంబై, రెండోది అమరావతి. అమరావతి క్రియేట్ ఎకానమీకి చిరునామాగా ఉంటుంది. అత్యంత నివాసయోగ్యమైన సిటీగా హైదరాబాద్ అవతరించింది. 1995 నుంచి 2000 వరకు బ్లూ ప్రింట్ రెడీ చేసి ఔటర్ రింగ్ రోడ్, ఎయిర్ పోర్టు, జీనోమ్ వ్యాలీ, గచ్చిబౌలి స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేశాం. మీ అందరి ఆశీర్వాదాలతో నాకు మరో అవకాశం దక్కింది. హైదరాబాద్‌ను అప్పట్లో అభివృద్ధి చేసే అవకాశం కల్పించారు. ఇప్పుడు మరోనగరం అమరావతిని తెలుగుజాతికి అందించే అదృష్టం దక్కింది. భవిష్యత్తులో అమరావతి, హైదరాబాద్ మొదటి, రెండవ స్థానాల్లో ఉంటాయి.

### వ్యక్తిత్వ హననంతో సమాజానికి హాని

ఏది చేయాలన్నా విశ్వసనీయత అవసరం. ఎన్జీవో, మీడియాకు విశ్వసనీయత ఉండాలి. స్వాతంత్ర్యోద్యమ సమయంలో పత్రికలు, జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారు. కానీ ఇప్పుడు పోటీ ప్రపంచంలో విలువలు పడిపోతున్నాయి. సోషల్ మీడియాతో ఎంత లాభం ఉందో..అంతనష్టం ఉంది. సోషల్ మీడియాను వేదికగా తీసుకని వ్యక్తిత్వ హననం, తప్పుడు సమాచారానికి పాల్పడుతున్నారు. దీనిపై నియంత్రణ అవసరం. ఇళ్లలో ఉండే ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేస్తే సమాజానికి హాని కలుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిష్పక్షపాత మీడియాను ప్రోత్సహించే అంశంపై ఆలోచిస్తాయి. దుర్మార్గపు ఆలోచన చేసే వారిని నియంత్రించాల్సి ఉంది" అని సీఎం చంద్రబాబు అన్నారు.

# హైదరాబాద్‌లో భారీ పేలుళ్లకు కుట్ర

## - ఇద్దరు నిందితులు అరెస్ట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో భారీ పేలుళ్లకు కుట్ర పన్నిన ఇద్దరు వ్యక్తులను తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు అరెస్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు అలర్ట్ అయిన పోలీసులు విజయనగరానికి చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ సమీర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు నిందితులను రహస్య ప్రదేశంలో ఉంచి లోతుగా విచారిస్తున్నారు. పేలుళ్లకు పథకం వేయడానికి గల కారణాలు, దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎవరు, ఉగ్రవాద సంస్థలతో వారికి సంబంధాలు ఉన్నాయా అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.గతంలో హైదరాబాద్‌లో ఉగ్రవాద దాడులు జరిగిన నేపథ్యంలో, ఈ కుట్రను పోలీసులు అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఈ అరెస్టుతో నగర ప్రజలు కొంత ఆందోళన చెందుతున్నప్పటికీ, తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం అప్రమత్తంగా ఉందని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని ఉన్నతాధికారులు భరోసా ఇచ్చారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఎలాంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని అధికారులు స్పష్టం చేశారు. కాగా, పహల్గాం దాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత జరిగిన పరిణామాలతో ఉగ్రవాదుల పేర్లు వింటేనే జనం హడలిపోతున్నారు. ఇలాంటి సమయంలో హైదరాబాద్ నగరంలో పేలుళ్లకు కుట్ర జరగటం ఆందోళనలకు గురి చేస్తోంది.ఇక భారత సైన్యం పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందంపై స్పష్టమైన ప్రకటన చేసింది. మే 10న ఇరు దేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందానికి నిర్దిష్టమైన గడువు ఏదీ లేదని, ఇది నిరంతరంగా కొనసాగుతుందని తేల్చి చెప్పింది. మే 18 సాయంత్రం 5 గంటలకు కాల్పుల విరమణ ముగుస్తుందంటూ వస్తున్న వార్తలను సైన్యం ఖండించింది. కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ అనంతరం ఇరు దేశాల మధ్య నాలుగు రోజుల పాటు తీవ్ర ఉద్రిక్తత నెలకొన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. భారత, పాకిస్థాన్ సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్స్ మధ్య మే 12న జరిగిన హాట్‌లైన్ సంభాషణల ప్రకారం, ఈ కాల్పుల విరమణ కొనసాగుతుందని భారత సైన్యాధికారి ఆదివారం స్పష్టం చేశారు. ఇది తాత్కాలిక ఏర్పాటు మాత్రమేనన్న ఊహాగానాలను ఆయన కొట్టిపారేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588